




# సాయి సూర్య

తెలుగు దిన పత్రిక

www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229








ప్రచురణ: హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 11 ఎడిటర్ : పాలగోని రాజేష్ శనివారం 25 -01-2025 పేజీలు : 8 వెల : 4-00




## వ్యవసాయ రంగానికి మరింత ఉత్తేజం ఇచ్చిన బడ్జెట్

-వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెంనాయుడు

2లో

## సైబర్ నేరాలకు అడ్డాగా వనపర్తి జిల్లా

- జల్సాలకు అలవాటుపడి సైబర్ నేరాలు
- అధిక ఆశ చూపి అమాయకులకు వల
- 31మందిని అరెస్ట చేసిన పోలీసులు



వివరాలు 2లో

## వేతన జీవులకు భారీ ఊరట

- 12 లక్షల వరకు పన్ను మినహాయింపు
- కొత్త ఆదాయచట్టంపై వచ్చే వారం బిల్లు
- బడ్జెట్‌లో ప్రకటించిన ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్



వివరాలు 2లో

# బడ్జెట్‌లో కొన్ని రాష్ట్రాలకే ప్రాధాన్యం

- దేశ సమ్మిళిత వృద్ధి ఏమాత్రం పట్టించుకోలేదు
- ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు మాత్రమే వరాలు
- నిధులు తేవడంలో సీఎం రేవంత్ ఘోర వైఫల్యం
- మాజీ మంత్రి హరీశ్‌రావు

మిగతా 2లో



హైదరాబాద్,సాయి సూర్య : దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అంటూ ప్రసంగించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్.. దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్లు బడ్జెట్ ప్రవేశ పెట్టడం బాధాకరం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్‌పై హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు.

# బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

- మొత్తంగా గుండుసున్నా చుట్టిన కేంద్రం
- ట్రిపుల్ ఆర్, మెట్రో విస్తరణ, మూసీలకు దక్కని నిధులు
- ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే బడ్జెట్‌లో పెద్దపీట
- పార్లమెంటులో కేంద్రాన్ని నిలదీస్తామన్న సిఎం రేవంత్



హైదరాబాద్,సాయి సూర్య: కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని.. దీనిపై పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్ సభలో ప్రవేశపెట్టిన కేంద్ర బ్జడెట్‌పై మంత్రులు, అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్లో సమీక్ష నిర్వహించారు. కేంద్రం పట్టించుకోని తెలంగాణ ప్రతిపాదనలపై చర్చించారు. అనంతరం సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే బ్జడెట్లో పెద్దపీట వేశారని.. మిగిలిన రాష్ట్రాలను బడ్జెట్లో పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై కాంగ్రెస్ ఎంపీలతో చర్చించి.. పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు. కీలక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులకు నిధులు ఆశించి తెలంగాణ భంగపడింది. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్, మూసీ నది పునరుజ్జీవ ప్రాజెక్టు, మెట్రో రైలు విస్తరణకు నిధులు ఆశించగా నిరాశే మిగిలిందన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం.. తెలంగాణకు దక్కాల్సిన నిధులను ప్రభుత్వం ఆశించగా కేంద్ర బడ్జెట్‌లో ఆ ప్రస్తావనే లేకపోవడం గమనార్హం అన్నారు. గోదావరి

మిగతా 2లో

## బిజెపితో సిఎం రేవంత్ చీకటి ఒప్పందం

- బడ్జెట్‌లో అన్యాయం జరిగినా నిలదీయలేరు
- తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు పెట్టిన జాతీయ పార్టీలు
- బడ్జెట్ కేటాయింపులపై ఘాటుగా స్పందించిన కెటిఆర్



హైదరాబాద్,సాయి సూర్య

జాతీయ పార్టీలు ఎప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేవని మరోసారి కేంద్ర బడ్జెట్‌తో మరోసారి రుజువైందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ రెండు పార్టీల నుంచి చెరో ఎనిమిది మంది ఎంపీలను గెలిపించి పార్లమెంట్‌కు పంపిస్తే ఆ 16 మంది కలిసి తెలంగాణకు తెచ్చింది అక్షరాల గుండు సున్నా అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.తెలంగాణ ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాల్సిన

మిగతా 2లో

## దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్

- గురజాడ మాటలతో బడ్జెట్ ప్రసంగం చేసిన నిర్మలా సీతారామన్
- రూ. 50,65,345 కోట్లతో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ రూపకల్పన
- వేతన జీవులకు ఊరట కలిగిస్తూ..12 లక్షల వరకు ట్యాక్స్ ఫ్రీ
- చిన్న తరహా పరిశ్రమలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం
- రైతుల కోసం మరో కొత్త పథకం
- కోటి మంది గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా
- 50 వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్
- అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ శిక్షణ
- సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు
- 50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు అందచేత వరుసగా ఎనిమిదవసారి
- బడ్జెట్ ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్




వేతన జీవులకు ఊరట కలిగిస్తూ..చిన్న తరహా పరిశ్రమలకు ప్రోత్సాహ మిస్తూ.. అన్నదాతలకు అండగా నిలిచేలా భరోసానిస్తూ...కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారమన్ కేంద్ర వార్షిక బడ్జెట్2025-26ను లోక్‌సభలో ప్రవేశపెట్టారు. వైద్య విద్యార్థులకు తీపి కబురు అందించారు. మొత్తం రూ. 50,65,345 కోట్లతో 2025-26 ఏడాది కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో ప్రధానంగా మధ్యతరగతి ప్రజానీకానికి భారీ ఊరట లభించింది. రూ.12 లక్షలలోపు ఆదాయం ఉన్నవారికి పూర్తిగా పన్ను మినహాయింపు ఇస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. అలాగే రక్షణ శాఖకు అధికంగా నిధులు కేటాయించింది.

న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(ఆర్ఎన్ఎ):

వివరాలు 2లో

# బడ్జెట్‌కు కేబినేట్ ఆమోదం

## రాష్ట్రపతి ముర్మును కలిసి బడ్జెట్ ప్రతి అందచేత



న్యూఢిల్లీ,సాయి సూర్య

:వార్షిక బడ్జెట్ 2025-26కు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టకు ముందు బడ్జెట్‌ను కేబినేట్ ఆమోదించడం ఆనవాయితీగా వస్తోంది. ప్రధాని మోడీ అధ్యక్షతన భేటీ అయిన కేబినేట్ బడ్జ్‌కు ఆమోదం తెలిపింది. అంతకు ముందు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ భేటీ అయ్యారు.

బడ్జెట్ కాపీని రాష్ట్రపతికి ఆర్థిక మంత్రి అందించారు. అధికారులతో కలిసి ఆమె స్వయంగా రాష్ట్రపతి భవన్ వెళ్లి బడ్జెట్ కాపీని అందించారు. దీంతో ఆనవాయితీగా రాష్ట్రపతి ముర్ము నిర్మలమ్మకు స్వీట్ తినిపించారు. శనివారం ఉదయం 11 గంటలకు లోక్‌సభలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెట్టారు.

# దేశమంటే మట్టి కాదోయ్..దేశమంటే మనుషులోయ్


(మొదటి పేజి (తరువాయి)

లోక్‌సభలో ఎనిమిదోసారి బడ్జెట్‌ను కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టారు. దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ మాటలను ఉటంకిస్తూ...బడ్జెట్ ప్రసంగం ప్రారంభించారు. వ్యవసాయం, ఎగుమతులు, పెట్టుబడులు సహా ఆరురంగాల్లో సమూల మార్పులు చేశారు. వికసిత్ భారత్ కోసం న్యూక్లియర్ ఎనర్జీ మిషన్ తోపాటు భూ రికార్డుల డిజిటలైజేషన్‌కు బడ్జెట్ లో ప్రాధాన్యమిచ్చారు. హోమ్ స్టే కల్పించేవారికి ప్రభుత్వ రుణాలు, ఐఐటి, ఐఐఎంలో కొత్తగా 10వేల ఫెలోషిప్స్‌కుబడ్జెట్ లో నిధులు కేటాయించారు. తోలు పరిశ్రమలు, బొమ్మల రంగానికి బడ్జెట్ లో చేయూతనిచ్చారు. కొత్తగా నేషనల్ ఇనిస్టిట్యూట్ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థను ప్రారంభిస్తామన్నారు. మేకిన్ ఇండియా కోసం జాతీయస్థాయి ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో బ్రాడ్‌బ్యాండ్ సేవలకు బడ్జెట్ లో ప్రాధాన్యమిచ్చారు. సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు బ్జడెట్‌లో అదనపు నిధులు కేటాయించారు. మూలధన వ్యయానికి వడ్డీ లేకుండా లక్షలన్న రోట్లు కేటాయించారు. నగరాల అభివృద్ధి కోసం అర్బన్ ఛాలెంజ్ ఫండ్, అంతర్రాష్ట్ర విద్యుత్ పంపిణీ కోసం కొత్త ప్రణాళిక ప్రకటించారు. దేశంలో వెనుకబడి జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహించడంతో పాటు గోదాములు, నీటి పారుదల, రుణ సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. వ్యవసాయం, ఎంఎస్ఎంఇ, ఎగుమతులు, పెట్టుబడులతో పాటు ఆరు రంగాల్లో సమూల మార్పులు తీసుకోస్తున్నామన్నారు. పిఎం ధన్‌ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకం తీసుకరావడంతో పాటు 100 జిల్లాల్లో ఈ పథకాన్ని అమలు చేస్తామని, 1.7 కోట్ల మంది రైతులకు లబ్ది చేకూరుతుందన్నారు. వలసలు అరికట్టడంపై ప్రధానంగా దృష్టి పెడుతున్నామని స్పష్టం చేశారు. బిహార్‌లో మకానా బోర్డు ఏర్పాటు చేస్తున్నామని, కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితి పెంపు రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచుతున్నామని, పత్తి ఉత్పాదకత పెంచేందుకు స్పెషల్ మిషన్ ఏర్పాటు చేశామని, పప్పు ధాన్యాల ఉత్పత్తికి స్వయం సమృద్ధి పథకం ఏర్పాటు చేశామన్నారు. పోస్టల్ రంగానికి కొత్త జవసత్వాలు నింపడంతో పాటు ఎంఎస్ఎంఇ లకు బడ్జెట్ లో అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అధిక వృద్ధి రేటు సాధిస్తున్న దేశాల్లో భారత్ ఒకటి అని నిర్మలా సీతారామన్ ప్రశంసించారు. సున్నా శాతం పేదరికమే మా లక్ష్యమని, వికాస్ భారత్‌లో వంద శాతం క్వాలిటీ విద్య ఉంటుందని, 2024–25లో ఎకానమీ వృద్ధి అంచనా 6.4 శాతం, 2025–26కు అంచనా 6.3–6.8 శాతానికి తీసుకెళ్తామన్నారు. సబ్ కా వికాస్‌కు వచ్చే ఐదేళ్లు సువర్ణవకాశం ఉంటుందన్నారు. మేం చేపట్టిన సంస్కరణలు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశాలుగా మారాయని, ఆరు రంగాల్లో సమూల మార్పులు చేస్తామని, 1.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం ఉంటుందని, ఇన్‌ఫ్రా, మధ్యతరగతి ప్రజల వికాసమే లక్ష్యంగా ఐదేళ్ల ప్రణాళిక ఉంటుందని, పప్పుధాన్యాల కోసం ఆరు సంవత్సరాల ప్రణాళిక ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. లాజిస్టిక్ వ్యవస్థగా ఇండియన్ పోస్ట్, పోస్టల్ శాఖకు కొత్త రూపు ఇచ్చేలా ప్రణాళిక, ఈశాన్య రాష్ట్రాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమకు ప్రోత్సాహం, నేషనల్ మ్యాన్‌ఫ్యాక్షరింగ్ బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులు దిద్దామని, అన్ని ప్రభుత్వ స్కూల్స్ కు బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందిస్తున్నామని, పదేళ్లలో ఐఐటిల్లో విద్యార్థుల సంఖ్య రెట్టింపుగా మారిందని, ఐఐటి పాట్నా విస్తరణకు నిర్ణయం తీసుకున్నామని, విద్యారంగంలో ఎఐ వినియోగం తీసుకొస్తున్నామని, ఐదేళ్లలో అదనంగా 75 వేల మెడికల్ సీట్లు ఏర్పాటు చేశామని, బిహార్‌లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ఏర్పాటు చేయడంతో రూ.30 వేలతో స్ట్రీట్ వెంటర్స్‌కు క్రెడిట్ కార్డులు ఇచ్చామని, బొమ్మల తయారీకి ప్రత్యేక పథకం రూపొందించామన్నారు. అన్ని జిల్లా ఆస్పత్రుల్లో డే–కేర్ క్యాన్సర్ సెంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు కోటి మంది గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా, 50 వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ శిక్షణ కోసం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ సంస్కరణలు అమలు చేసే రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రోత్సాహకాలు ఇవ్వడంతో పాటు 50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు ఇస్తామని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు. ఈ క్రమంలో వివిధ శాఖలకు కేటాయింపులు ఇలావున్నాయి. రక్షణ రూ. 4,91,732



కోట్లు, గ్రామీణాభివృద్ధి రూ. 2,66,817 కోట్లు,హోం రూ. 2,33,211 కోట్లు, వ్యవసాయ, అనుబంధ రంగానికి రూ. 1,71,437 కోట్లు, విద్య రూ. 1,28,650 కోట్లు,ఆరోగ్య రూ. 98,311 కోట్లు, పట్టణాభివృద్ధి రూ. 96,777 కోట్లు, ఐటి, టెలికం రూ. 95,298 కోట్లు, విద్యుత్ రూ. 81,174 కోట్లు, వాణిజ్య, పరిశ్రమలు రూ. 65,553 కోట్లు, సామాజిక సంక్షేమం రూ. 60,052కోట్లు, వైజ్ఞానికి విభాగాలకు రూ. 55,679 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ఆదాయపన్ను నుంచి 22 శాతం, కేంద్ర ఎక్సైజ్ నుంచి 5 శాతం, జిఎస్టి, ఇతర పన్నుల నుంచి 18 శాతం, కార్పొరేషన్ పన్ను ద్వారా 17 శాతం కస్టమ్స్ ద్వారా... 4 శాతం, అప్పులతో కాని క్యాపిటల్ రిసిప్ట్స్ ద్వారా 1 శాతం, పన్నేతర ఆదాయం 9 శాతం, అప్పులు, ఇతర మార్గాల ద్వారా 24 శాతం ఆదాయం సమకూరుతుందని వివరించారు. వడ్డీ చెల్లింపులకు 20 శాతం,కేంద్ర ప్రభుత్వ పథకాలకు 16 శాతం,కీలక సబ్సిడీలకు 6 శాతం,రక్షణ రంగానికి 8 శాతం, రాష్ట్రాలకు పన్నులు, డ్యూటీల ద్వారా చెల్లింపుల్లో 22 శాతం, ఫైనాన్స్ కమిషన్, ఇతర బదిలీల ద్వారా 8 శాతం, కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలకు 8 శాతం, ఇతర ఖర్చులకు 8 శాతం, పెన్షన్స్‌లకు 4 శాతం ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. దాదాపు 140 కోట్ల మంది భారతీయుల భవిష్యత్తును నిర్దేశిరచే ఈ కేంద్ర పద్దును ఆమె ప్రవేశపెట్టడం ఇది ఎనిమిదోసారి. తద్వారా ఎక్కువసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన మహిళా మంత్రిగా అరుదైన ఘనత సాధించారు.

## వేతన జీవులకు భారీ ఊరట




న్యూఢిల్లీ,ఫిబ్రవరి1 కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మధ్యతరగతి, వేతన జీవులకు శుభవార్త చెప్పారు. కొత్త పన్నువిధానంలో రూ.12 లక్షల ఆదాయం వరకు ఎటువంటి పన్నులు చెల్లించాల్సిన అవసరం ఉండదని ప్రకటించారు. దీంతోపాటు ఆ విధానంలో శ్లాబ్‌లను కూడా మార్చారు. దీనికి మరో రూ.75 వేలు స్టాండర్డ్ డిడక్షన్ కలిపితే రూ.12,75,000 వరకు పన్ను ఉండదు. కొత్త పన్ను విధానంలో మార్చిన శ్లాబ్‌లు.. ఈ విధంగా ఉన్నారు. రూ.0–4 లక్షలు – సున్నా, రూ.4–8 లక్షలు – 5 శాతం, రూ.8–12 లక్షలు – 10శాతం, రూ.12–16 లక్షలు – 15శాతం, రూ.16–20 లక్షలు – 20శాతం, రూ.20–24 లక్షలు – 25శాతం, రూ..24 లక్షల పైన 30 శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. కొత్త పన్ను ప్రకటనతో ప్రస్తుతం రూ.12 లక్షల ఆదాయం వరకు ఉన్నవారికి అత్యధికంగా రూ.80,000 వరకు మిగిలే అవకాశం ఉంది.

గతంలో కొత్త పన్ను విధానం ప్రకారం రూ.15 లక్షల ఆదాయం దాటితే వారు ఏకంగా 30శాతం పన్ను చెల్లించాల్సి వచ్చేది. కానీ, ఇప్పుడు రూ.16–20 లక్షలు, రూ.20–24 లక్షలు, రూ.24 లక్షలు ఆ పైన కొత్త శ్లాబ్‌లను తీసుకొచ్చారు. దీంతో రూ.24 లక్షల ఆదాయం దాటితేనే 30శాతం పన్ను పడుతుంది. దీంతో గతంలో రూ.15–24 లక్షల మధ్య బ్రాకెట్లో ఉన్నవారికి లబ్ది చేకూరనుంది. ఈ ప్రకటనతో 'మధ్యతరగతిపై పన్ను భారాన్ని గణనీయంగా తగ్గిస్తుంది, దీని వల్ల చేతుల్లో ఎక్కువ డబ్బు ఉంటుంది.' అని ఆర్థిక మంత్రి సీతారామన్ పార్లమెంటులో మాట్లాడుతూ చెప్పారు. గృహ వినియోగం, పొదుపు, పెట్టుబడిపై సానుకూల ప్రభావాన్ని చూపుతుందన్నారు. తగ్గించిన స్లాబ్ రేట్లతోపాటు, సాధారణ ఆదాయంలో రూ.12 లక్షల వరకు సంపాదించే వ్యక్తులకు పన్ను నుంచి మినహాయింపు పొందుతారు.

## బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

(మొదటి పేజి (తరువాయి)

నదీ జలాలకు సంబంధించి కేంద్రం ముందు తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రతిపాదన ఉంచింది. హైదరాబాద్ నగరంలో తాగునీటికి రానురానూ డిమాండ్ పెరుగుతుందని, గోదావరి జలాలను తరలించడంతో పాటు మూసీ నది జలాలను శుద్ధి చేస్తే ఈ సమస్య తలెత్తకుండా ఉంటుందని కేంద్రానికి ప్రభుత్వం తెలిపింది. ఈ అంశాన్ని కూడా కేంద్రం పట్టించుకోలేదు. రీజినల్ రింగ్‌రోడ్డుకు చేయూత, మెట్రో రైలు రెండో దశ ప్రాజెక్టుకు ఆర్థిక సాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అడిగినా కేంద్రం ఈ ప్రతిపాదనలను పెడ చెవిన పెట్టింది. ఏటా కేంద్రం నుంచి పన్నుల వాటాతో పాటు ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లు, సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్‌ల నిధులు రాష్ట్రాలకు అందుతాయి. కేంద్రం అమలు చేస్తున్న పథకాలకు సంబంధించి రాష్ట్రాలకిచ్చే సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్ నిధులు వస్తాయి. ఇవి దేశంలోని ప్రతీ రాష్ట్రానికి కేంద్రం నుంచి అందేవే. కొత్తగా తెలంగాణకంటూ కేంద్రం బడ్జెట్‌లో చేసిన మేలు ఏం లేదు. ఒక్కమాటలో చెప్పాలంటే.. తెలంగాణకు దక్కింది గుండు సున్నా అని సిఎం రేవంత్ అన్నారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో జరుగుతోంది. రాష్ట్ర కేంద్ర బ్జడెట్, రాష్ట్ర ప్రతిపాదనలు, తదితర అంశాలపై సీఎం సమీక్ష నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క, ఇతర రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. రాష్ట్ర బ్జడెట్ 2025–26కి సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే ÷నాన్స్ డిపార్ట్ మెంట్‌కు చేరుకున్నాయి. అందులో భాగంగా ప్రతి శాఖ తమకు అవసరమైన నిధులను డిమాండ్ చేసినట్లు సమాచారం. బడ్జెట్‌లో తెలంగాణకు సంబంధించి ప్రధానమైన అంశాలను, రాష్ట్రం గమనించాల్సిన ప్రతిపాదనలు, అలాగే గడచిన ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక ప్రణాళికలను సమీక్షించారు. దీంతోపాటు రాష్ట్ర మంత్రుల జాబితా, పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి, విద్య, ఆరోగ్య, రవాణా, వ్యవసాయం వంటి పలు రంగాలపై దృష్టిపెట్టి చర్చలు జరిపారు. ఈ సమావేశం అనంతరం, మంత్రులు తమ శాఖల సమస్యలను ప్రభుత్వానికి సమర్పించడానికి సిద్ధమవుతారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఇక్కడ చర్చించిన ప్రతిపాదనలు, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపుల కోసం మంత్రులు అవసరమైన సూచనలను అందిస్తారు. ఈ సమావేశం రాష్ట్ర ఆర్థిక వ్యూహాన్ని మెరుగుపరచడానికి కీలకమైనదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

## బిజెపితో సిఎం రేవంత్ చీకటి ఒప్పందం

(మొదటి పేజి (తరువాయి)

రేవంత్ రెడ్డి బీజేపీతో చీకటి ఒప్పందాలు చేసుకోవడం వల్ల ఇవాళ ఈ పరిస్థితి దాపురించిందని మండిపడ్డారు. వరుసగా రెండో ఏడాది తెలంగాణకు చిల్లి గవ్వ కూడా తీసుకురాలేకపోయిన బీజేపీకి చెందిన కేంద్ర మంత్రులు, సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్, బీజేపీలకు చెందిన ఎంపీలు తెలంగాణ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. స్వీయ రాజకీయ అస్తిత్వమైన బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ హక్కులను, జాతి ప్రయోజనాలను కాపాడగలుగుతుందని ప్రొఫెసర్ జయశంకర్ సార్ చెప్పిన మాట ఈ రోజు మరోసారి గుర్తుకు వస్తుందన్నారు. లోక్ సభలో తెలంగాణ పార్టీ అయినా బీఆర్ఎస్‌కు ప్రాతినిధ్యం లేకుంటే జరిగే నష్టం ఏమిటో ప్రజల గమనిస్తున్నారన్నారు. పార్లమెంట్‌లో ప్రాంతీయ పార్టీలకు బలమున్న బిహార్, ఆంధప్రదేశ్ వంటి రాష్ట్రాలకు దక్కిన ప్రాధాన్యం చూసి జాతీయ పార్టీలను గెలిపిస్తే తెలంగాణను నిండా ముంచారని ప్రజలకు అర్థం అయ్యిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి 30 సార్లు ఢిల్లీకి పోయింది తెలంగాణకు నిధులు తెచ్చేందుకు కాదని, తెలంగాణ నుంచి డీల్లీకి మూటలు మోసేందుకేనని ఈ రోజు తెలిపోయిందన్నారు. కాంగ్రెస్ సీఎంగా ఉంటూ బీజేపీకి గులాంగిరీ చేస్తున్న బడే భాయ్– చోటే భాయ్ అనుబంధంతో తెలంగాణకు నయాపైసా లాభం లేదని తేలిపోయిందన్నారు.

## బడ్జెట్‌లో కొన్ని రాష్ట్రాలకే ప్రాధాన్యం

(మొదటి పేజి (తరువాయి)

దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకున్నట్లు లేదు. కేంద్ర ప్రభుత్వం పదే పదే వల్లెవేస్తున్న వికసిత్ భారత్ ఇలాంటి వైఖరితో సాధ్యమవుతుందా అని పునర్ సమీక్షించుకోవాలని కోరుతున్నాం. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదు. మొదటి నుంచి ఇదే దోరణిని ప్రదర్శిస్తూ రాజకీయ అవసరాలు తీర్చుకుంటున్నది కేంద్ర ప్రభుత్వం. 2024లో ఆంధ్రప్రదేశ్ కోసం, 2025 ఢిల్లీ, బిహార్ రాష్ట్రాల కోసం బడ్జెట్ పెట్టారు. 2026లో యూపీ కోసం, 2027లో గుజరాత్ కోసం బడ్జెట్ పెడుతారా? యావత్ దేశానికి సరిపోయే బడ్జెట్ ఎప్పుడు పెడతారు? అని హరీశ్‌రావు నిలదీశారు. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉండి తెలంగాణ రాష్ట్రానికి ఏం సాధించినట్లు? తెలంగాణతో తమకు బంధం లేదని బడ్జెట్ ద్వారా మరోసారి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరూపించింది ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ట్రైబల్ యూనివర్సిటీకి ఇవ్వాల్సిన నిధులు కూడా ఇవ్వకపోవడం బాధాకరం. తెలంగాణకు నిధులు రాబట్టుకోవడంలో రేవంత్ సర్కారు పూర్తిగా విఫలమైంది. తీరిగ్గా తేరుకొని, బడ్జెట్‌కు పది రోజుల ముందు రూ. 40 వేల కోట్లు కావాలని తూతూ మంత్రంగా లేఖ రాయడం తప్ప రాష్ట్ర ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేం లేదు. కేంద్రం బడ్జెట్ ద్వారా నిధులు రాబట్టుకోవడంలో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ ఎంపీలు పూర్తిగా విఫలమయ్యారని హరీశ్‌రావు మండిపడ్డారు.

## వ్యవసాయ రంగానికి మరింత ఉత్తేజం ఇచ్చిన బడ్జెట్

అమరావతి, భీమోదయం: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ద్వారా ఎన్డీఏ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని ఋజువయ్యిందని రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెంనాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ కేవలం ఒక తరగతికో వర్గమునకో పరిమితం కాకుండా అభివృద్ధి, సంక్షేమాలలో అన్ని వర్గాలను ముఖ్యముగా రైతులు, మహిళలు, యువత, మద్యతరగతి తదితర అన్ని వర్గాల అభివృద్ధి కేంద్రీకృత బడ్జెట్ గా నిలిచిందని తెలియచేసారు. ప్రతిపాదించిన ? 50,65,345/– కోట్ల రూపాయల బడ్జెట్ లో వ్యవసాయ రంగానికి ?1,71,437 /– కోట్ల రూపాయలను కేటాయించి వ్యవసాయ రంగ కేంద్రీకృత బడ్జెట్ గా నిలిచి రైతుల మన్నలను పొందిందని తెలిపారు.

## సైబర్ నేరాలకు అడ్డాగా వనపర్తి జిల్లా

వనపర్తి,ఫిబ్రవరి1 వనపర్తి జిల్లా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఓ చిన్న జిల్లా. గ్రామీణ ప్రాంతం ఎక్కువగా ఉన్న ప్రాంతం. అలాంటి ప్రాంతం సైబర్ మోసాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. వినడానికి ఆశ్చర్యకరంగానే ఉన్నపట్టికీ ఇది నిజం. కొంతమంది చదువును మధ్యలో ఆపేసిన యువకులు ఈజీ మనీ, జల్సాలకు అలవాటు పడి ఏకంగా దుస్సాహసమే చేశారు. అంతేకాదు ఆ విషపు అలవాటును ఇంకొంతమందికి అంటించి అమాయక ప్రజల ధనాన్ని దోచుకుంటున్నారు. ఇటీవల వనపర్తి జిల్లాలో సైబర్ క్రైమ్ కేసుల దర్యాప్తుల్లో విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. లోతుగా దర్యాప్తు చేస్తే స్థానికంగా ఉంటున్న యువతే ఈ సైబర్ క్రైమ్‌లకు పాల్పడుతున్నట్లు తేలడం పోలీసులను ఆశ్చర్యానికి గురిచేసింది. వనపర్తి జిల్లా కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాలు, తండాల యువత ఇలాంటి నేరాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. వీరిపై నిఘా పెట్టి ఇప్పటి వరకు 31మంది సైబర్ నేరస్తులను అరెస్టు చేశారు.

## వికసిత్ భారత్ వైపు నడిపించేలా కేంద్ర బడ్జెట్

జిల్లాల్లో వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం ఇవ్వడంతోపాటు గిడ్డంగుల నిర్మాణానికి, నీటిపారుదల వ్యవస్థ ఆధునికీకరణ, రుణ సదుపాయాల ద్వారా రైతులకు ప్రోత్సాహం లభిస్తుందన్నారు. కిసాన్ కార్డుల పరిమితి రూ.5 లక్షలకు పెంచడం స్వాగతించదగ్గ అంశమన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇస్తున్న అండదండలు కేంద్ర బడ్జెట్లోనూ కొనసాగించారని వెల్లడించారు.

పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి సవరించిన అంచనాలకు ఆమోదం తెలపడం వల్ల రాష్ట్రానికి జీవనాడిగా ఉన్న ఆ ప్రాజెక్టు వేగంగా పూర్తి చేసే అవకాశం లభిస్తుందన్నారు. కేంద్రం ఇచ్చిన అవకాశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సద్వినియోగం చేసుకుంటుందని వెల్లడించారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.3,295 కోట్లు కేటాయించడం ద్వారా ఎ÷–లాంట్ పరిరక్షణకు ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోమారు స్పష్టమైందని తెలిపారు.

## దండకారణ్యంలో మరోమారు కాల్పులు



రాయపూర్,ఫిబ్రవరి1 ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం మరోసారి కాల్పుల మోతతో దద్దరిల్లింది. బీజాపూర్ జిల్లా గంగలూర్ అటవీ ప్రాంతంలో ఎదురు కాల్పు లు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో 8 మంది మావోయిస్టులు మృతి చెందిన ట్లు అధికారులు వెల్లడించారు. గంగలూరు పోలీసు స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో పశ్చిమ బస్తర్ డివిజన్ మావోయిస్టులు నక్కినట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం రావడంతో.. డీఆర్‌జీ, సీఆర్పీఎఫ్, కోబ్రా యూనిట్, ఎస్‌టీఎఫ్ బలగాలు యాంటీ నక్సలైట్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా దళాలను చూసిన మావోయిస్టులు కాల్పులకు తెగబడ్డారు. దీంతో సిబ్బంది ఎదురుకాల్పులు జరిపి మావోయిస్టులను హతమార్చారు. ఉదయం 8.30 గంటలకు మొదలైన ఎన్‌కౌంటర్ ఇంకా కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు. అడవుల్లో మావోయిస్టుల కోసం గాలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఘటనాస్థలంలో ఆటోమేటిక్ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.

సూర్య తెలుగు దిన పత్రిక
ఆదివారం 02 ఫిబ్రవరి 2025

# SC వర్గీకరణకు కాంగ్రెస్ అనుకూలం

- ఓయూ వీసీగా మాదిగ సామాజిక వ్యక్తి ప్రొఫెసర్ కుమార్ మొలుగారం %జవీ% ఫేషి లో మాదిగ సామాజిక చెందిన %ణ=% సంగీత ను నియమించి మాదిగలను గౌరవించింది.
- మొగిలిగిద్ద బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు %ాజ% వర్గీకరణపై స్పష్టత ఇచ్చినందుకు ధన్యవాదాలు
- సుప్రీం కోర్టు తీర్పును గౌరవిస్తూ ఒక గంటలో అసెంబ్లీలో %ాజ% వర్గీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అనుకూలం అని తీర్మానం
- షాద్ నగర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కర్రోళ్ల సురేందర్



కొత్తూరు, సూర్య టుడే (ఫిబ్రవరి 1)బీ కాంగ్రెస్ పార్టీ %ాజ% వర్గీకరణకు వ్యతిరేకం కాదు మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ %ాజ% వర్గీకరణకు మద్దతు షాద్ నగర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కర్రోళ్ల సురేందర్ కొత్తూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సురేందర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గీకరణకు ఏనాడు వ్యతిరేకం తెలియపరచలేదు, మంద కృష్ణమాదిగ ను ఏనాడు అగౌరవపరచలేదని, ఎల్లవేళలా ఆయన కాంగ్రెస్ పార్టీ గౌరవిస్తూ ఉందని అన్నారు,గతంలో కాంగ్రెస్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి లాంటి మహా నాయకులు కూడా మంద కృష్ణమాదిగని గౌరవించే వారు. ఆరోగ్యశ్రీ , ఫీజురియంబర్స్మెంట్ లాంటి మంచి పతకాలకు శ్రీకారం చుట్టారు. %ాజ% వర్గీకరణకపై సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో %ాజ% వర్గీకరణకు మద్దతుగా మేము అనుకూలం అని స్పష్టమైన తీర్మానం చేసి, షమిమ్ అక్తర్ కమిషన్ ఏర్పాటు చేసి వర్గీకరణ పక్రియ కూడా మొదలు పెట్టింది,మాదిగ ఉపకులాల కేసులలో బలమైన వాదనలు వినిపించేలా మంత్రి దామోదర రాజనర్సింహ నేతృత్వంలో న్యాయవాదులను నియమించింది. %జవీ% పేషి లో కూడా %ణతీ% సంగీతను నియమించి, 100 సంవత్సరాలలో ఎప్పుడు కూడ వీసీగా ఉండని %ాజ% మాదిగలను ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉస్మానియా వైస్ ఛాన్సలర్ గా నియమించి మాదిగలను గౌరవించింది అన్నారు. శుక్రవారం నాడు మొగిలిగిద్ద బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి %ాజ% వర్గీకరణపై స్పష్టత ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఫిబ్రవరి 7 జరిగే వేల గొంతులు లక్ష డప్పుల సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వానికి కృతజ్ఞతగా తీర్మానం చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలకమర్రి నరసింహ, మహమ్మద్ హుస్సేన్, జెనిగ శివ, మున్సిపాలిటీ యువ నాయకులు చింత సాయి తేజేశ్వర్, రాజేందర్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజోల్ లో మాచిదేవుని శతజయంతి ఉత్సవాలు





జహీరాబాద్, సూర్య టుడే న్యూస్ ఫిబ్రవరి 1

రంజోల్ గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో మాచిదేవుని శతజయంతి ఉత్సవాలు శనివారం నాడు ఘనంగా జరిగాయి. ఉత్సవాలలో భాగంగా అని మండలాల రజక సంఘం అధ్యక్షులు డివిజన్ సభ్యులు, పాల్గొన్నారు. మహిళలు కోలాటాలతో రంజోల్ గ్రామ పురవీధుల్లో మాచి దేవునికి ఊరేగింపు నిర్వహించి ఘనంగా పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం రాచేయస్వామి, ప్రవచనాలతో భక్తి భావం నెలకొంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజయోగ ఆశ్రమం పీఠాధిపతి , శ్రీ శ్రీశ్రీ రచేయస్వామి,డివిజన్ అధ్యక్షులు మడమల్ చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు కిష్టప్ప , డివిజన్ రజక సంఘం ప్రధాన కార్యదర్శి వెంకటేశం ,రంజోలు డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొల్లు రాజకుమార్ , డివిజన్ కోశాధికారి రవీందర్ , ప్రస్తాపూర్ ఢిల్లీ రాములు , నారాయణ,ఆశప్ప, మొగులప్ప, శివన్న, జగన్, శివశంకర్, జహీరాబాద్ మండల అధ్యక్షుడు మైపాల్, రైకోడ్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, న్యాల్కల్ మండల అధ్యక్షుడు మల్లికార్జున, కోహిరు మండల అధ్యక్షుడు శ్రీనివాస్, మొదంపల్లి మండల అధ్యక్షుడు తుకారం, జరా సంఘం మండల్ అధ్యక్షుడు లక్ష్మణ్ వివిధగ్రామాల రజక సోదరీ, సోదరీమణులు ఊరేగింపుగా మడివాల విగ్రహన్ని పూజించి సభా ప్రాంగణంలో రాజయ్య స్వామి అధ్యక్షతన రంజోల్ గ్రామ పెద్దలు మద్ద రాంరెడ్డి ,బీమా శంకర్, కమ్మరి భాస్కర్ ,బి మణిక్ రెడ్డి ,బాబు రామకృష్ణ ,షకీల్, సుధీర్ బండారి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత


### మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్



మంచాల, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 1

సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరం లాంటిదని, పేదప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో మంజూరైన ఆరుట్ల గ్రామానికి చెందిన మానుపాటి గణేష్ 60,000వేల రూపాయలు, చీమల శివ 14000వేల రూపాయల చెక్కులను శనివారం నాడు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు సుంకరి పాండరీనాథ్, అనంగళ్ల యాదయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు రావుల భాషయ్య, మార సురేష్, అంతటి రాజు గౌడ్, వెదిరే రమణారెడ్డి, బుట్టి కృష్ణ, చెరుకు నర్సింహ్మా, సుంకరి ప్రవీణ్, వస్పరి కుమార్, కంబాలపల్లి బుగ్గరాములు, నూకం బాలరాజు, ఆర్ల శ్రీకాంత్, ఎండి గాలిబ్, రావుల యాదయ్య, ఎండి రఫీక్ యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు దాసరమోని అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు స్థల పరిశీలన



నాంపల్లి ఫిబ్రవరి 1 సూర్య టుడేనాంపల్లి మండల పరిధిలోని మాందాపురం గ్రామంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు స్థలంను నల్గొండ జిల్లా డిఆర్డిఏ ఏపీడి శారద శనివారం రోజు పరిశీలన చేశారు. ఇందిర మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి శ్రీకారం చుట్టినారు. దీనిలో భాగంగా నాంపల్లి మండలంలోని మహందాపురం గ్రామంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి అనుకూలంగా ఉన్న దేవాలయ భూమి రెవిన్యూ శాఖ అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు.

సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని మహిళా సంఘాలకు స్వయం ఉపాదితో ఆర్థికంగా బలోపేతం చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం వ్యాపార అవకాశాలు మహిళ సంఘాలకు కల్పిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పాండురంగారావు సోలార్ డిస్ట్రిక్ట్ మేనేజర్, నాంపల్లి తాసిల్దార్ దేవా సింగ్, జి ఇందిర స్త్రీనిధి తెలంగాణ రాష్ట్రం అధ్యక్షురాలు, ఏపిఎం వినోద్ కుమార్, సీసీ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు .

## మహిళా నాయకురాలికి అధ్యక్ష పదవి ఇస్తే జీర్ణించుకోలేరా..?





- సిద్ధాంతం కోసం పని చేసే మా నాయకులను విమర్శిస్తే ఖబర్ధార్
- గ్రామ గ్రామాన పార్టీని బలోపేతం చేసిన నాయకుడు శ్రీవర్ధన్
- "రొళ్ళు రఘురామ్ గౌడ్" మాజీ మండల అధ్యక్షులు కేశంపేట

షాద్ నగర్, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (ఫిబ్రవరి1): భారతీయ జనతా పార్టీలో ఎన్నో సంవత్సరాలుగా పార్టీకి తన వంతు కృషి చేస్తున్న మహిళా కార్యకర్త రాధిక ను పార్టీ అధిష్టానం గుర్తించి కేశంపేట్ మండల అధ్యక్షులుగా నిర్ణయిస్తే, దాన్ని కొందరు జీర్ణించుకోలేకపోతున్నారని రఘురాములు గౌడ్ అన్నారు. అధ్యక్షులుగా బాధ్యత తీసుకున్న సందర్భంగా, అల్వాల గ్రామంలో రొళ్ళు రాధిక రమేష్ లను రొళ్ళు రఘురామ్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రొళ్ళు రఘురామ్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పార్టీకి తన వంతు కృషి చేస్తున్న మహిళా కార్యకర్త రాధిక ను పార్టీ అధిష్టానం గుర్తించి మండల అధ్యక్షులుగా నిర్ణయిస్తే, దాన్ని కొందరు జీర్ణించుకోలేకపోతున్నారని మండిపడ్డారు. సిద్ధాంతం కోసం పని చేసే నాయకులను విమర్శించడం సమంజసం కాదని అన్నారు. ఝాన్సీ చనిపోయిన తర్వాత 2009 నుండి శ్రీవర్ధన్ రెడ్డి పార్టీని తన భుజాన వేసుకుని, ఎన్నో అవమానాలకు తట్టుకుని నిలబడి, గ్రామ గ్రామాన పార్టీ విస్తరింపజేసారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాన్ని వదులుకుని బిజెపికి ఆదరణ లేని రోజున పార్టీ అదేషిస్తే రెండు సార్లు ఎమ్మెల్సీ గా, రెండు సార్లు ఎమ్మెల్యే గా పోటీ చేసిన నాయకుడు శ్రీవర్ధన్ రెడ్డి అని అన్నారు. ఆర్థికంగా నష్టపోయినా కూడా పార్టీ కోసం నిలబడిన నాయకుడు శ్రీవర్ధన్ అని అన్నారు. అదేవిదంగా అనేక సంవత్సరాలనుండి పార్టీ కోసం కార్యకర్తల కోసం అండగా నిలబడి, ఎంతోమంది కార్యకర్తకు గుర్తింపు ఇచ్చి నాయకులను తయారు చేసారు ఈ విషయం మర్చిపోయారా. అని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాల నాయకుడు అందే బాబయ్య కు పార్టీ టికెట్ ఇస్తే వ్యక్తుల కోసం పార్టీకి రాజీనామాలు చేసి, పార్టీ జండాలను తగలబెట్టి, బిజెపి సిద్ధాంతాన్ని విమర్శించిన మీకు, పార్టీ నిర్ణయాన్ని తప్పు ఫట్టే హక్కు ఎక్కడుంది..? అని ప్రశ్నించారు. పార్టీ నిర్ణయాన్ని గౌరవించకుండా వ్యతిరేకించే వారిపై తప్పకుండ చర్యలు తీసుకుంటామని అధిష్టనం తెలిపిందని అన్నారు. భారతీయ జనతా పార్టీ లో సిద్ధాంతం కోసం నిబద్దత తో పని చేసే నాయకులకే మొదటి ప్రాధాన్యత ఇస్తుందని, దీన్ని వ్యతిరేకించే హక్కు మీకు లేదని హెచ్చరించారు. పార్టీ సమస్యలు ఏమైనా ఉంటే అంతర్గతంగా మాట్లాడాలని, ఇలా బహిరంగంగా ఇష్టం వచ్చినట్టు మాట్లాడటం సరికాదని అన్నారు. పార్టీ కోసం పార్టీ సిద్ధాంతం కోసం పని చేసే కార్యకర్తలకు అధిష్టానం అండగా ఉంటుందని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు లెంకపోతుల విఠల్ గౌడు, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి కమలేకర్ వెంకటేశ్వర్ శక్తి కేంద్ర ఇంచార్జులు రొల్లు రమేష్, దానగల్ల మహేష్,భూత్ అధ్యక్షులు కమలేకర్ మహేందర్, సీనియర్ నాయకులు పగిడి పాలకోటి, తీగాపురం రవి, శ్రీకాంత్,గిరి,నాని, చిన్న,మహిళా మోర్చ నాయకులు వనజా భాయి, సువర్ణ ,కర్నాటి మంగమ్మ సరిత, లక్షమమ్మ, పార్వతమ్మ, యశోదమ్మ, అరుణమ్మా, లక్మి బాయి, తదితరులు పాల్గోన్నారు.

## విద్యాభారతి హై స్కూల్లో ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు





జహీరాబాద్, సూర్య టుడే న్యూస్ ఫిబ్రవరి 1

చెన్నారెడ్డి నగర్ విద్యభారతి హై స్కూల్ విద్యార్థులు చక్కటి డాన్సులతో సాంస్కృతిక కార్యక్రమాలు శనివారం నాడు అబ్బుర పరిచారు. సైన్స్ ఎక్సిబిట్స్ 30 రకాలు ప్రదర్శించి విద్యార్థులు తమప్రతిభను చాటారు. రోటరీ క్లబ్ ఆఫ్ జహీరాబాద్ అధ్యక్షులు లాల్ రెడ్డి,కార్యదర్శి రఘునందన్ రెడ్డి,అసిస్టెంట్ గవర్నర్ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ రోటరియన్స్ రాజయ్య, సి వెంకటేశం, ప్రభాకర్ రెడ్డి డాక్టర్ చంద్రశేఖర్,సంగ్రామం పాటిల్ విద్యార్థులకు బహుమతులు అందచేశారు. 10వ తరగతిలో 10/10 గ్రేడ్ సాధించిన విద్యార్థులు సంజన, హాసిని లకు మెడల్, క్యాష్ ప్రైజ్ లను ప్రిన్సిపాల్ టి కృష్ణారెడ్డి, స్నేహాలత అందించి అభినందించారు. రాజేశ్వర చారి,శ్రీహరి,శీను, ఉపాద్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగాన్ని మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కార్

– కొమ్ము గణేష్



చండూర్ ఫిబ్రవరి 1 (సూర్య టుడే): అధికారంలోకి రాకముందు ఆరు గ్యారెంటీలని చెప్పి, 420 హామీలు ఇచ్చి, వంద రోజుల్లో అమలు చేస్తానని చెప్పి 420 రోజులు అవుతున్న అములు చేయలేదు. పూర్తి స్థాయి లో రుణ మాఫీ, ఖరీఫ్, రబీ సీజన్లో వేయవలిసిన రైతు భరోసా పథకం పూర్తి స్థాయి లో అమలు చేయడం లేదు. ఈ పెట్టుబడి సహాయం అందాకా రైతులు చాలా ఇబ్బందులకు గురయ్యారు , మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ రైతులను దగా చేసిందని, సామాజిక ఉద్యమకారుడు కొమ్ము గణేష్ వ్యాఖ్యానించారు. రైతు పక్షపాతి అని చెప్పుకునే రేవంత్ రెడ్డి సర్కార్ రైతులను ఇబ్బందులకు గురి చేయడం తగదని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రైతులు ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
ఆదివారం 02 ఫిబ్రవరి 2025

# బోరింగ్", "రబ్బరు స్టాంప్" అనే అహంకార వ్యాఖ్యలు ప్రజాస్వామ్యంపై దాడియే

**● రాష్ట్రపతి హెూదాను కించపర్చడం, గిరిజన మహిళను అవమానించడం దారుణం.**

**●కాంగ్రెస్ వైఖరిని మహిళా సమాజం, దేశ ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారు.**

**●ప్రజాస్వామ్యాన్ని అవమానించిన సోనియా గాంధీ వెంటనే క్షమాపణలు చెప్పాలి.**

నాంపల్లి ఫిబ్రవరి 1 (సూర్య టుడే)
పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమం కోసం చేపట్టిన అభివృద్ధి పనులను, కేంద్ర ప్రభుత్వ పథకాలతో దేశ ప్రజలకు జరిగిన ప్రయోజనాలను వివరించారు.. అయితే, కాంగ్రెస్ పార్టీ నరేంద్ర మోదీ ప్రభుత్వ విజయాలను ఓర్వలేక, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, దేశ ప్రజలకు జరుగుతున్న మేలును సహించలేక రాష్ట్రపతి గారిపై అనుచితమైన, అవమానకరమైన వ్యాఖ్యలు చేయడాన్ని బిజెపి మండల అధ్యక్షులు దాచేపల్లి నరసింహా గారు తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ గారు గౌరవ రాష్ట్రపతిపై "బోరింగ్", "అలసిపోయారు", "రబ్బరు స్టాంప్" అంటూ విమర్శలు చేయడం, కాంగ్రెస్ పార్టీ రాజకీయ అహంకారాన్ని ప్రతిబింబిస్తోంది. మహిళా సాధికారత గురించి మాటలు వల్లెవేసే కాంగ్రెస్ నాయకులు.. ఒక గిరిజన మహిళా రాష్ట్రపతిని గౌరవించాలనే విజ్ఞత లేకపోవడం సిగ్గుచేటు.
గత 10 ఏళ్లుగా నరేంద్ర మోదీ ప్రభుత్వం దేశాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లింది. పేదల కోసం, మహిళలు, రైతులు, గిరిజనుల కోసం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేసింది. ఉజ్వల యోజన, హర ఘర్ జల్, ప్రధాన మంత్రి అవాస్ యోజన, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలు లక్షలాది మందికి లబ్ధి చేకూర్చాయి. లోక్ సభలో రాష్ట్రపతి ప్రసంగంలో రాష్ట్రం, దేశం, ప్రజల శ్రేయస్సు కోసం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. అయితే, గౌరవ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారిపై కాంగ్రెస్ నాయకులు ఇలాంటి



అవమానకర వ్యాఖ్యలు చేయడం అంటే దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసినట్లుగానే భావిస్తున్నాం. అందుకు సోనియా గాంధీ గారు, రాహుల్ గాంధీ గారు తక్షణమే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారికి క్షమాపణలు చెప్పాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తోంది. లేకుంటే దేశ ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరిస్తున్నామని హెచ రించారు.

# ప్రజలకుఇచ్చిన హామీలను వెంటనేఅమలు చేయాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుబండశ్రీశైలం

చండూర్ ఫిబ్రవరి 1 (సూర్య టుడే):
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని వెంటనే అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. శనివారం చండూరు మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావేశం చిట్టి మల్ల లింగయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లు భూమిలేని ప్రతి పేదవానికి, ఇండ్లు లేని వారికి ఇండ్ల స్థలాలు, ఇండ్లునిర్మించి ఇవ్వాలనిఆయన అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల గ్రామకమిటీలో అన్ని రాజకీయ పార్టీల ను అనుమతించాలని,సంక్షేమ పథకాలు, పింఛన్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో గ్రామాలలో పారదర్శకంగా అర్హులైన పేదలని గుర్తించాలనిఆయన కోరారు. అర్హులైన పేదలను గుర్తించకుండా ఇందిరమ్మ ఇండ్లను కాంగ్రెస్ కార్యకర్తలకు ఎంపిక చేస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీలు అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని నిరుపేదలకి ఇండ్లు వచ్చే విధంగా చొరవ తీసుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు. ఇచ్చిన హామీలో భాగంగా ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇవ్వాలని, వ్యవసాయ కూలీల 12 వేల రూపాయలు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయకుండా పెండింగ్లో ఉన్న రుణమాపిని వెంటనే రైతు ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. గత మూడు దపాలుగా ఇవ్వాల్సిన రైతు భరోసా ఇవ్వకుండా కాలయాపన చేయడం దారుణమని అన్నారు. రాష్ట్రప్రభుత్వం



ప్రకటించిన రుణమాఫీ , రైతు భరోసా రాక ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు తెచ్చి రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. తక్షణమే రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం ప్రజలపై ఆర్థిక భారాలు మోపుతూ సంపన్నులకు, బడా కార్పొరేట్లకు కొమ్ము కాస్తున్నారని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు.
లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ, సిపిఎం సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య, గౌసియా బేగం, వెంకటేశం, నరసింహ, ఈరటి వెంకటయ్య, అంజయ్య, బల్లెం స్వామి, ఈరగట్ల నరసింహ, తదితరులు ఉన్నారు.

# ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తాం

**● గాంధీజీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కోడి శ్రీనివాసులు**

**●గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ**

**●గాంధీజీ ఫౌండేషన్ వారి పద్నాలుగవ నెల సరుకుల పంపిణీ**

**●ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయం**

**● డాక్టర్ కోడి శ్రీనివాసులు**

**●వచ్చే నెల నుండి 32 మంది నిరుపేదలకు నిత్యావసర సరుకులు**



చండూర్ ఫిబ్రవరి 1 (సూర్య టుడే):
రెండు సంవత్సరముల వరకు ప్రతినెల 22 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాస్ దంపతులు 2024వ సంవత్సరం జనవరి నెల ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం శనివారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు పద్నాలుగవ నెల నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ నిరుపేదలు చాలామంది మా ఫౌండేషన్ వద్దకు వచ్చి మాకు కూడా నిత్యావసర సరుకులు ఇవ్వాలని కోరుతున్నారని, వారి కోరిక మేరకు వచ్చేనెల నుండి పదిమంది నిరుపేదలను పెంచి మొత్తం 32 మంది నిరుపేదలకు నిత్యావసర సరుకులను అందిస్తామని తెలిపారు.
దీనికోసం చండూరు మున్సిపాలిటీలో ఉన్న 50 సంవత్సరాలు పైబడి, కుమారులు, కూతుళ్లు లేకుండా ఉన్నటువంటి నిరుపేదలు గాంధీజీ విద్యాసంస్థల వద్దకు వచ్చి దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు. మా జీవితం ఉన్నంతవరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ తో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ, సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తామని, నిత్యావసర సరుకులు అందుకుంటున్న పేదలు మీరిచ్చే సరుకులు నెల రోజులు సరిపోతున్నాయని, ఆ సరుకులతో వంటలు చేసుకుని తింటూ, ఆరోగ్యంగా జీవిస్తున్నామని ఆనందభాష్పాలతో తెలియజేస్తున్నారని, నిరుపేదల కండ్లల్లో ఆనందాన్ని చూడడమే గాంధీజీ ఫౌండేషన్ లక్ష్యమని అన్నారు. గాంధీజీ ఫౌండేషన్ పేదల పక్షపాతి అని, ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తూనే ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి, పులిపాటి రాధిక, బోడ యాదయ్య, బుషిపాక యాదగిరి, బోడ విజయ్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ మున్సిపల్ కమిషనర్ గా సునీత బాధ్యతలు

**గతంలో ఇదే మున్సిపాలిటీలో మేనేజర్ గా పనిచేసిన సునీత కమిషనర్ గా రావడంతో ప్రజలు, అధికారులు, నాయకులు, ఎంతో ఆనందిస్తున్నారు.**



షాద్ నగర్, సూర్య టుడే, న్యూస్ ప్రతినిధి (ఫిబ్రవరి1): షాద్ నగర్ మున్సిపల్ కమిషనర్ గా సునీత శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన కమిషనర్ చీమ వెంకన్న రాష్ట్ర సచివాలయానికి బదిలీ అయ్యారు. బదిలీ సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కార్యాలయ సిబ్బంది కమిషనర్ చీమ వెంకన్నను ఘనంగా సత్కరించారు. అదేవి ధంగా కమిషనర్ సునీతకు చీమ వెంకన్న బాధ్యతలు అప్పగించారు. గతంలో షాద్ నగర్ మున్సిపాలిటీలో మేనేజర్ గా పనిచేసిన అనుభవం ఉన్నందున కమి షనర్ గా రావడంతో అభివృద్ధికి ఎంతో సహకారం ఉంటుం దని మున్సిపల్ పరిధిలోని ప్రజలు, అధికారులు , నాయకులు, సునీత ను అభినందిస్తున్నారు.

# నూతన మున్సిపల్ కమిషనర్ సునీతను సన్మానించిన కాంగ్రెస్ నేతలు

**షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబార్ ఖాన్**



షాద్ నగర్, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (ఫిబ్రవరి1): షాద్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం నూతన మున్సిపల్ కమిషనర్ సునీత ను షాద్ నగర్ కాంగ్రెస్ నేతలు సన్మానించారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ (బాబర్ బాయ్ ) ,కాంగ్రెస్ మైనార్టీ నేత మహమ్మద్ ఇబ్రాహీం, మాజీ కౌన్సిలర్ సర్వర్ పాషా, శ్రీశైలం గౌడ్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.ఆమేర్ తదితరులు శాలువాతో సన్మానించి పూల బొకే అందజేశారు. పట్టణ అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా ఆమెను కోరారు.

# నూతన మున్సిపల్ కమిషనర్ సునీత కు అభినందనలు వెల్లువ

**బొకే, శాలువాలతో సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు**



షాద్ నగర్, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (ఫిబ్రవరి 1):షాద్ నగర్ మున్సిపల్ నూతన కమిషనర్ సునితను షాద్ నగర్ పట్టణ బి ఆర్ ఎస్ నాయకులు సన్మానించారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో బిఆర్ఎస్ సీనియర్ నాయ కులు చీపిరి రవి యాదవ్, యన్. రఘునాథ్ యాదవ్, పిల్లి శేఖర్, బిక్షపతి తదితరులు శాలువ తో సన్మానించి పూల బొకే అందజేశారు. పట్టణ అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా ఆమెను కోరారు.

# ఆదర్శ పాఠశాల వసతిగృహం ఆకస్మిక తనిఖీ

## జి సి డి ఓ సరిత



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 1
చింతపల్లి ఆదర్శ పాఠశాల వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జి సి డి ఓ సరిత. శనివారం నాడు బాలికల ఆదర్శ పాఠశాల వసతి గృహంలో విద్యార్థినిలకు అందుతున్న సౌకర్యాలు పరిశీలించారు. బాలికల హాజరుశాతం పరిశీలించి సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించే భోజన పదార్థాల నాణ్యతను స్వయంగా పరిశీలించారు. తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని, వంటగది స్టోర్ రూమ్,మౌలిక వసతులు గురించి అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సిబ్బంది కేర్ టేకర్ విజయలక్ష్మి, ఏఎన్ఎం మాధవి, వంట సిబ్బంది పి.భాగ్యమ్మ, జంగమ్మ, వెంకటమ్మ తదితరులు ఉన్నారు.

సూర్య
ఆదివారం 02 ఫిబ్రవరి 2025

## తిప్పాయిగూడకు బస్సు సర్వీసు ప్రారంభం

**- గ్రామస్తుల సమక్షంలో ప్రారంభించిన సీఐ మధు.**



మంచాల, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 1
మంచాల మండలం తిప్పాయిగూడ గ్రామానికి ఇబ్రహీంపట్నం నుండి చౌటుప్పల్ వయా తిప్పాయిగూడకు టీజీ ఎస్ ఆర్టీసీ బస్సును మంచాల ఇన్స్పెక్టర్ మధు చేతుల మీదుగా శనివారం ప్రారంభించారు. 2020 కంటే ముందు ఈ రూట్ లో బస్సు సౌకర్యం ఉండేదని, కరోనా కారణంగా బస్సు సౌకర్యం నిలిపివేయడం జరిగిందన్నారు. తిప్పాయిగూడ గ్రామ ప్రజల కోరిక మేరకు బస్సు సౌకర్యార్థం కోసం ఇబ్రహీంపట్నం ఏసిపి కెపీవి రాజు, మంచాల ఇన్స్పెక్టర్ మధు ప్రత్యేక చొరవ తీసుకొని, టీజీఎస్ఆర్టిసి గ్జిక్యూటివ్ డైరెక్టర్ మునిశేఖర్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఏం రవీందర్ (రిటైర్డ్.ఐ జి పి)లను కలిసి బస్సు సౌకర్యం కల్పించమని వినతి పత్రాన్ని ఇరువురికి ఇచ్చారు. గ్రామ ప్రజల ఆవేదన అర్థం చేసుకొని ప్రజల సౌకర్యార్థం శనివారం నాడు టి జి ఎస్ ఆర్ టి సి వారు బస్సును పురమాయించారు. ఈ రూట్ లో బస్సు రావడానికి కృషి చేసినటువంటి ఇబ్రహీంపట్నం ఏసిపి రాజు, మంచాల ఇన్స్పెక్టర్ మధు ఇద్దరికి తిప్పాయిగుడా గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో గోర వీరేష్ గౌడ్, జిల్లా నాయకులు జనిగే కొమురయ్య, గోరంట్ల చంద్రయ్య, గజ్జి ఐలయ్య, ఆవుల యాదయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకెళ్లాలి

**నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్**



మర్రిగూడ, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 1
శనివారం మర్రిగూడ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల తో పాటు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు గమ్యం చేరాలంటే మంచి లక్ష్యం పెట్టుకొని చదవి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు విజ్ఞానం కోసం ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని, దీనితో పాటు విష సంస్కృతి, పైన ఆడపిల్లల పైన జరుగుతున్న దాడులపై అవగాహన సదస్సులు కూడా పి ఆర్ ఆర్ ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్నాడని అన్నారు. ఈ సమాజంలో సేవా భావంతో పనిచేసే వాళ్లు అరుదుగా ఉంటారని, భవిష్యత్తులో పి ఆర్ ఆర్ ఫౌండేషన్ సమాజాన్ని చైతన్య పరిచే కార్యక్రమాలు నిర్వహించి మంచి ఫలితాన్ని సాధించాలని చైర్మన్ చేల్లం పాండురంగారావు సేవలను కొనియాడారు. ఆశయం కోసం పనిచేస్తూ మునుముందుకు వెళ్లాలని విద్యార్థులు మెటీరియల్ సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలను సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ తారకరామన్, ఎస్సై కృష్ణారెడ్డి, పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు, పాఠశాల ప్రిన్సిపల్ శివ, స్వరూప, రాణి, శశికళ, రత్నాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అమలుకై ఫిబ్రవరి 7 న చలో హైదారాబాద్

**లక్ష డప్పులు, వేల గొంతులతో తరలిరావాలని పిలుపు.**

**కొంగరకలాన్ లో గ్రామస్తుల భారీ ర్యాలీ.**



ఆదిబట్ల, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 1మాదిగల భారీ సాం స్కృతిక ప్రదర్శన కార ్యక్రమం సందర్భంగా మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు కొంగరకలాన్ గ్రామం లో ఎం ఆర్ పి ఎస్ నాయకుల ఎస్సీ వర్గకరణను వెంటనే అమలు చేయాలని కోరుతూ వారన్నాడు వేల గొంతులు లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామ యువకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ కన్వీనర్ బోసుపల్లి ప్రతాప్ గారు,గోపగళ్ల కృపాకర్ , శ్రీహరి,నర్శగల్ల ప్రవీణ్ ,రామగల్ల శ్రీనివాస్,లింగళ్ళ మహేందర్,గోపగళ్ల రంజిత్,వెంకటేష్,ప్రశాంత్ ,ప్రేమ్ ,రుదీర్ తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పును గౌరవించాల్సింద

- ఎమా రాష్ట్ర అధ్యక్షులు గోవిందు మాదిగ
- నంది వనపర్తి లో 150 డబ్బులతో ర్యాలీ
- డప్పు చిర్రతో ర్యాలీని ప్రారంభించిన... బిల్లకంటి శేఖర్ రెడ్డి
- ఆయన డప్పు కొట్టడంతో వందలాదిమంది ఆనందోత్సవం
- ఏ బి సి డి వర్గీకరణకు సంపూర్ణ మద్దతు...
- బిల్ల కంటి శేఖర్ రెడ్డి, కొంగళ్ళ జోగి రెడ్డి



యాచారం సూర్య న్యూస్ ( ఫిబ్రవరి 01):. ఏబిసిడి వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పును ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ మాదిగ అన్నారు. శుక్రవారం అనంతరం.. రంగారెడ్డి జిల్లా, యాచారం మండలం, నంది వనపర్తి లో ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు మూలి వెంకటయ్య అధ్యక్షత సభ జరిగింది. వేల గొంతుల, లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. డప్పు కొడుతూ.. బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిల్లకంటి శేఖర్ రెడ్డి ర్యాలీని ప్రారంభించారు. ఆయన చిర్రతో కొట్టిన డప్పు .. ప్రజలందరినీ ఆకర్షింప చేసింది. నిజానికి ఇలాంటి నాయకులు ఉండాలని గ్రామస్తులు ఆనందపడ్డారు. ఎస్సీ వర్గీకరణ ఏ ఒక్క కులానికి వ్యతిరేకం కాదని, 59 కులాలకు సమానవాట కావాలని అడుగుతుంటే కొంతమంది రాజకీయ పబ్బం గడుపుతూనేందుకు అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాదులో ఫిబ్రవరి 7న డప్పుల మహా ప్రదర్శనకు ప్రతి మాదిగ హాజరుకావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటికి ఒక డప్పు చొప్పున 150 డబ్బులను బిలకంటి శేఖర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వీహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ల జంగయ్య, కొంగల జోగి రెడ్డి, మాజీ ఎంపిటిసి కొంగర యాదగిరి, ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి పంది సుధాకర్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ముచ్చర్ల వెంకటరమణ, యంజాల యాదయ్య, యంజాల అంజయ్య, మౌలి ఎల్లేష్, ముచ్చర్ల ఆనంద, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి సిద్దపురం శ్రీకాంత్, ఎమ్మెస్ పి మండల అధ్యక్షుడు బోడ ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలకు అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి.రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్,



సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 1 మార్చి 5వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు.

శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశం మందిరంలో ఇంటర్ పరీక్షలపై జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 5వ తేదీ నుండి ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలకు చేపట్టవలసిన పనులను సమన్వయంతో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలకు నిర్వహణకు సరైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని, డివిజన్ స్థాయిలో సంబంధిత అధికారులతో వాట్సప్ గ్రూప్ చేయాలన్నారు. ఆర్డీఓ కార్యాలయాలలో ఎగ్జామ్ సెల్ ను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష విధులు నిర్వహించే ప్రతి అధికారి బాధ్యతగా పని చేయాలన్నారు. పరీక్ష కేంద్రాలలో ఎటువంటి తప్పిదాలు జరగకుండా నిర్వహించాలన్నారు. జిల్లాలో 185 పరీక్షా కేంద్రాల ద్వారా 77,863 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 69,348 మంది రెండవ సంవత్సరం విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, 31 ప్రశ్న పత్రాల స్టోరేజ్ పాయింట్లు ఉంటాయని తెలిపారు. పోలీస్ శాఖ వారు పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు నిర్వహించాలని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని, పరీక్షా సమయంలో జీరాక్స్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు హాజరయ్యేలా ఆర్టీసీ అధికారులు బస్సులను నడపాలని, పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులతో మెడికల్ పాయింట్ ఏర్పాటు చేసి సిబ్బంది కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యుత్ శాఖ అధికారులు పరీక్షా కేంద్రాలలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పోస్టల్ శాఖ వారు జవాబు పత్రాలను సరిగా రిసీవ్ చేసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో అవసరమైన మంచినీరు, ఫాన్స్, టాయిలెట్స్ ఏర్పాట్లు సరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో కందుకూర్ ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్ రెడ్డి, చేవెళ్ళ ఆర్డీఓ చంద్రకళ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంక్యా నాయక్, విద్యాశాఖ అధికారి సుసిందర్ రావు, రాచకొండ, సైబరాబాద్ పోలీస్ అధికారులు, పోస్టల్ శాఖ అధికారులు, ఆర్టీసీ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, మెడికల్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల కోటా దర్శనాల్లో మార్పు

- 4న రథసప్తమి వేడుకలు
- 4వ తేదీ జరిగే దర్శనాలను 11వ తేదీకి మార్పు

తిరుమల,ఫిబ్రవరి1 తిరుపతి భక్తులకు దర్శనాన్ని సులభతరం చేసేందుకు ఎప్పటికప్పుడూ టీటీడీ (తిరుమల తిరుపతి దేవస్థానం) కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఈ క్రమంలో ప్రతినెలా అందిస్తోన్న స్థానిక కోటా కూడా ఎంతో కీలకమని చెప్పవచ్చుద

. ఈ కోటా ద్వారా ప్రతి నెలలో మొదటి మంగళవారం భక్తులు తిరుమల, తిరుపతిలోని ప్రముఖ దేవాలయాలను సందర్శించవచ్చు. అయితే ఈనెలలో కొన్ని మార్పులు తీసుకొచ్చినట్టు టీటీడీ ప్రకటించింది. ఈనెల మొదటి మంగళవారమైన 4వ తేదీన రథసప్తమి పర్వదినం ఉంటుంది. ఈ సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉంటుందని, అందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో స్థానిక కోటా దర్శనాలు మార్చడమైనది. గతంలో జరగాల్సిన 4వ తేదీన జరిగే దర్శనాలను 11వ తేదీ, రెండో మంగళవారానికి పొడిగించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, టీటీడీ ఈ మార్పులను చేయడం జరిగింది. తాజా మార్పుల ప్రకారం తిరుమలలోని బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్, తిరుపతిలోని మహతీ ఆడిటోరియం ద్వారా 9వ తేదీ ఆదివారం టోకెన్లను జారీ చేయనున్నారు. ఈ టోకెన్లను భక్తులు 9వ తేదీన తీసుకోవాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది.

## ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకై దరఖాస్తుల ఆహ్వానం

**ప్రిన్సిపాల్ అముతూల్ జమాల్ అస్రా**



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 1
చింతపల్లి తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 2025 -2026 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో 100 సీట్లు, 7వ తరగతి, 8వ తరగతి, 9వ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్లకు నోటిఫికేషన్ విడుదలయ్యాయని చింతపల్లి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ అముల్ జమాల్ అస్రా శుక్రవారం నాడు తెలిపారు. జనవరి 6వ తేదీ నుండి ఫిబ్రవరి 28వ తేది వరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చే సుకోవాలని, దరఖాస్తులు చేసుకున్నవారికి ఏప్రిల్ 13 న పరీక్ష జరుగుతుందన్నారు. దరఖాస్తు రుసుము ఎస్సీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు రూ.125, ఇతర విద్యార్థులకు రూ. 200 చెల్లించాలన్నారు. పరీక్ష హాల్ టికెట్లను ఆన్ లైన్ లో ఏప్రిల్ 3 నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. విద్యార్థులకు ఏప్రిల్ 13న ఉదయం 10 నుండి 12 గంటల వరకు అడ్మిషన్ టెస్ట్ నిర్వహిస్తారని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయబృందం తెలిపారు.

## సంపాదకీయం


# ఆర్థిక వృద్ధికి తోడ్పాటు ఇచ్చే చర్యలేవీ ?

కేంద్ర బడ్జెట్ ఊరించేలా మాత్రమే ఉంది. కొందరికి వరాలు..కొందరికి నిరాశ ఎప్పటిలాగే నుంది. అలాగే ఇన్‌కమ్ ట్యాక్స్ 12 లక్షల వరకు మినహాయింపు చూపినా..స్లాబుల్లో మాత్రం మళ్లీ కొర్రీలు పెట్టారు. అంటే ఓ చేత్తో ఇవ్వడం..మరో చేత్తో లాగేసుకునే రకంగానే ఉందని అర్థం అవుతోంది. జీతాలు పెరిగినా లాభం లేని పరిస్తితి ఉంది. పిఆర్‌సిలు వేయడం ద్వారా జీతాలు పెరిగినా...ఇన్‌కమ ట్యాక్స్ విషయంలో మాత్రం పెద్దగా లబ్ది ఉంటుందా అన్నది ఉద్యోగ సంఘాలు పెదవి విరుస్తున్నాయి. ఇకపోతే ద్రవ్యోల్బణం అదుపు చేసి, రూపాయిని నిలబెట్టే ప్రయత్నాలేవీ బడ్జెట్ ప్రసంగంలో కానరాలేదు. దీనికితోడు ఆర్థిక సర్వేపైనా దిద్దుబాటు చర్యలు కానరాలేదు. పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం వంటివన్నీ యధావిధిగానే ఉన్నాయి. చిన్నతరహా పరిశ్రమలకుక్రెడిట్గ్యారెంటీ పెంచడం కొంత ఊతమిచ్చే విషయంగానే చూడాలి. నిజానికి దేశంలో ప్రజల కొరుగోలు శక్తి పెరగాలి. వస్తువుల ధరలు తగ్గాలి. నిత్యవసర వస్తువుల ధరలు దిగిరావాలి. పెట్రో, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గితేనే పేద, మధ్యతరగతి ప్రజలు ఏదైనా కొనగలరు. మార్కెట్లో డబ్బులు చలామణి కావాలి. అందుకు అనుగుణంగా వస్తూత్పత్తి కూడా పెరగాలి. ఆహారధాన్యాల దిగుబడులు పెరగడంతో పాటు,వాటి ఎగుమతుల కూడా ఇతోధికంగా పెరగాలి. అలాగే దేశంలో ఇప్పటికీ పప్పు దినుసులు, వంటనూనెల కొరత అధికంగా ఉంది. ఆ కొరతను అధిగమించేందుకు ఇప్పటికీ భారీ పరిమాణంలో వాటిని దిగుమతి చేసుకుంటున్నాం. అవసరాన్ని మించి తృణ ధాన్యాలు ఉత్పత్తి చేయడాన్ని నిలువరించి పప్పులు, నూనెగింజల ఉత్పత్తిని పెంచడం అవసరమన్న విషయం సర్వే తేల్చి చెప్పింది. ఒకపక్క మార్కెట్ ధరల్లో ఆటుపోట్ల నుంచి రైతులకు రక్షణ కల్పించేందుకు ఒక ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు కావడంతో పాటు మరోపక్క సాధారణ గృహస్థులకు రక్షణ కల్పించే సమాంతర వ్యవస్థ ఒకటి ఉండాలని సూచించింది. ఇక ఎగుమతులు ఉత్తేజితం చేయాలంటే వాణిజ్య సంబంధిత వ్యయాలు తగ్గించేందుకు చర్యలు తీసు కోవాలని తేల్చి చెప్పారు. అప్పుడే భారత్ పోటీ సామర్థ్యం పెంచుకోగలుగుతుంది. దేశ ఆర్థిక వ్యవస్థ గత కొన్ని సంవత్సరాలతో పోల్చితే అంతంతమాత్రంగానే ఉన్నదన్న విషయం పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే తేల్చి చెప్పింది. మన ఆర్థిక వృద్ధిరేటు ఇప్పటికీ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలన్నింటితో పోల్చితే బలంగానే ఉన్నప్పటికీ దేశీయంగాను, అంతర్జాతీయంగాను పలు సవాళ్ల ఎదుర్కొంటోంది. ప్రధానంగా డాలర్‌తో మారకం విషయంలో రూపాయి విలువ పడిపోతోతోంది. దీంతో దిగుబడులపైన తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో 2025-26 ఆర్థిక సంవత్సరానికి వృద్ధిరేటు 6.3 నుంచి 6.8 శాతం మధ్యన ఉండవచ్చునని అంచనా వేసినా, అందుకు తగ్గట్లుగా చర్యలు ఉండాల్సిందే. దేశంలో శ్రమశక్తిని వినియోగించుకుని వస్తూత్పత్తిని పెంచితే తప్ప ఇది సాధ్యం కాదు. 2047 నాటికి వికసిత్ భారత్ కావాలన్న లక్ష్యం నెరవేరాలంటే ఈ వృద్ధిరేటు ఏ మాత్రం సరిపోదు. ఏడాదికి సగటున ఎనిమిది శాతం వృద్ధిని సాధిస్తే తప్ప మనం ఆ లక్ష్యాన్ని చేరడం సాధ్యం కాదు. గత కొన్నేళ్లుగా ఉన్న సానుకూలతలు క్రమక్రమంగా కనుమరుగవుతున్నాయి. అంతర్జాతీయంగా వస్తున్న ఒడిదుడుకుల కారణంగా ఆర్థిక వ్యవస్థల్లో తరచూ మందగమనం ఎదురవుతోంది. ఎగుమతుల రంగం ఎదురీదుతోంది. ప్రస్తుతం ప్రపంచ వాణిజ్యంలో భారతదేశం వాటా కేవలం 2 శాతం మాత్రమే ఉంది. ఈ ఆర్థిక సంవత్సరం లో మన ఎగుమతుల వృద్ధిరేటు 1.6 శాతానికే పరిమితం అయింది. ఈ క్రమంలో ప్రపంచంలో మన వాణిజ్య ఉత్పత్తులకు డిమాండ్ పెరిగేలా చేయాలి. చైనా వస్తూత్పత్తి రంగంలో ముందుస్థానంలో ఉంది. చైనా వస్తువులు ప్రపంచ మార్కెట్ ను శాస్తిస్తున్నాయి. దీంతో చైనా ఆర్థికంగా బలడపడానికి కారణం అవుతోంది. ఇకపోతే దేశీయంగా

కొనుగోలు శక్తి పెరిగే ఉద్దీపనలు బడ్జెట్‌లో కానరాలేదు. వేతనజీవులు, మధ్యతరగతి జీవులు సొంతింటి కల నిజం చేసుకునేలా చర్యలు లేవు. ఇలాచేసివుంటే ఆర్థికంగా ఎదుగుదలకు అవకాశం ఉంటుంది. నిర్మాణ రంగానికి సంబంధించిన వస్తువుల ధరలు తగ్గాలి. అలాగేవాటిపై జిఎస్టీ తగ్గాలి. రియల్ రంగం పుంజుకుంటే దానితో పెనవేసుకున్న అనేక రంగాలు వృద్ధిలోకి వస్తాయి. నిరుద్యోగం బాగా తగ్గుతుంది. విదేశాల నుంచి ఎదురవుతున్న సవాళ్లయితే దేశీయంగా ద్రవ్యోల్బణం పెనుభూతంగా ఉంది. గత ఏడాది రుతుపవనాల సానుకూలత కారణంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కొనుగోలుశక్తి పెరిగినప్పటికీ నగర జీవులు మాత్రం ధరల కాటుకు విలవిలలాడుతూనే ఉన్నారు. ఫలితంగా వారి కొనుగోలు శక్తి తగ్గిపోయింది. పెరిగిన ద్రవ్యోల్బణాన్ని తట్టుకోగల రీతిలో వారి వేతనాలు పెరగడంలేదు. ఈ అస్థిరతల నుంచి బయటపడి నిలకడ వృద్ధిరేటు సాధించాలంటే భిన్న రంగాల్లో సంస్కరణలు చేపట్టక తప్పదన్న విషయం ఆర్థిక సర్వే నివేదికలో తేల్చి చెప్పారు. దేశీయంగా వృద్ధికి ఊతం ఇచ్చే రంగాలను ఉత్తేజితం చేయడానికి చర్యలు తీసుకోవాలని సూచించింది. ప్రధానంగా వాణిజ్యం, ఎగుమతులు, పారిశ్రామిక రంగాల విషయంలో నియంత్రణలు సడలించడం, సుంకాలు హేతుబద్ధం చేయడం వంటి చర్యలు తీసుకోవాలన్నది ఆర్థిక సర్వే సారాంశం. చిన్నతరహా పరిశ్రమలకు ఇతోధికంగా ప్రోత్సాహకాలు లభించాలి. అలాంటి చర్యలు తీసుకోవడంతో పాటు మితిమీరిన నియంత్రణలను సడలించి పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించాలని సర్వేలో సూచించారు. ఆర్థిక వ్యవస్థ ఉత్తేజితం కావాలంటే మధ్యతరగతి ప్రజల ఆదాయాలు పెరగాలి. వారి కొనుగోలు శక్తి పెరగాలి. మొత్తం మీద ప్రస్తుత సంక్లిష్ట పరిస్థితుల నుంచి బయటపడి దేశం స్థిరమైన వృద్ధిరేటు సాధించే దిశగా అడుగేయాలంటే సంస్కరణలను ఆశ్రయించక తప్పదు.

# బీహార్ ఎన్నికల కోసం బడ్జెట్ ఇంధనం

## ప్రత్యే దృష్టితో వరాలు కురిపించిన నిర్మలమ్మ- బడ్జెట్‌లో పలు పథకాలు ప్రకటించిన కేంద్రమంత్రి



న్యూఢిల్లీ,ఫిబ్రవరి1 ఈ ఏడాది చివర్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. అక్కడ ప్రస్తుతం నితీశ్ కుమార్ నేతృత్వంతోని ఎన్‌డిఎ సర్కార్ ఉంది. అక్కడ మరోమారు అధికారం కోసం ఎన్‌డిఎ ప్రయత్నిస్తోంది. ప్రస్తుతం బీహార్‌లో జేడీయూతో కలిసి బీజేపీ అధికారాన్ని పంచుకుంటోంది. అలాగే కేంద్ర ప్రభుత్వంలో జేడీయూ కీలక భాగస్వామి. బీహార్‌కు ప్రత్యేక హోదా కల్పించాలనే డిమాండ్‌ను పక్కన పెట్టిన కేంద్రం.. బడ్జెట్‌లో కీలక కేటాయింపులు చేసింది. బీహార్‌లో ఈ ఏడాది చివర్లో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ క్రమంలో బీహార్‌పై బడ్జెట్‌లో వరాల జల్లు కురిపించారు. తాజా బడ్జెట్‌లో బీహార్‌కు ప్రత్యేక కేటాయింపులు చేశారు. బీహార్‌లో మఖానా బోర్డు ఏర్పాటు చేయబోతున్నట్టు ప్రకటించారు. మఖానా వ్యాపారం కోసం రైతుల సౌకర్యార్థం ఈ బోర్డు పని చేయబోతోంది. అలాగే బీహార్‌లోని మిథిలాంచల్ ప్రాంతంలో యాభై వేల ఎకరాలకు ప్రయోజనం చేకూర్చే వెస్టర్న్ కోసి కేనాల్‌కు ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారు. ఇక, బీహార్‌లో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్టు ప్రకటించారు. అలాగే ఐఐటీ పట్నాను కూడా విస్తరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఫుడ్ ప్రాసెసింగ్ కార్యకలాపాలకు మద్దతు ఇచ్చేందుకు బీహార్‌లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ కేంద్రాన్ని ఏర్పాటు చేయబో తున్నారు. కేంద్రంలో ఎన్డీయే కూటమిలో మూడో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ పూర్తిస్థాయి తొలి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈసందర్భంగా బిహార్ పై వరాల జల్లు కురిపించారు. అసెంబ్లీ ఎన్నికల కు వెళ్లనున్న ఆ రాష్ట్రానికి వార్షిక పద్దులో ప్రత్యేక స్థానం దక్కింది. 'బిహార్‌లో ఏర్పాటు చేయనున్న మఖానా బోర్డు ద్వారా వాటి ఉత్పత్తి, ప్రాసెసింగ్, మార్కెటింగ్ అవకాశాలు మెరుగుపడను న్నాయి. దీనికింద రైతులకు శిక్షణ అందుతుంది. వారు అన్ని ప్రభుత్వ పథకాల నుంచి ప్రయోజనం పొం దేలా బోర్డ్ చూస్తుంది' అని మంత్రి వెల్లడించారు. పదేళ్లలో 4 కోట్ల మందికి విమాన ప్రయాణం కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్న కేంద్రం ఆ దిశగా బిహార్‌లో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. బిహార్‌లో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ మేనేజ్‌మెంట్ ఏర్పాటుచేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. దీనిద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ కార్యకలాపాలకు మరింత మద్దతు అందనుంది.

బిహార్‌కు ప్రత్యేక హోదా సాధ్యం కాదని తేల్చిచెప్పిన కేంద్రం.. ఎన్నికల ముందు ఇలా వరాల జల్లు కురిపించింది. గత ఏడాది సార్వత్రిక ఎన్నికల తర్వాత జులైలో ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో కూడా రహదారుల అభివృద్ధి, గంగానది రెండు లైన్ల వంతెన నిర్మాణం, విద్యుదుత్పత్తి కేంద్రం వంటి పలు ఆర్థిక వరాలు ఇచ్చింది.

# మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక సమావేశం

### కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్ర ప్రతిపాదనలపై సమీక్ష



హైదరాబాద్,ఫిబ్రవరి1 తెలంగాణ ముఖ్యమంత్రి కె. రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రులతో కీలక సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో జరిగింది. రాష్ట్ర కేంద్ర బడ్జెట్, రాష్ట్ర ప్రతిపాదనలు, తదితర అంశాలపై సీఎం సమీక్ష నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క, ఇతర రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. రాష్ట్ర బడ్జెట్ 2025-26కి సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌కు చేరుకున్నాయి. అందులో భాగంగా ప్రతి శాఖ తమకు అవసరమైన నిధులను డిమాండ్ చేసినట్లు సమాచారం. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు సంబంధించి ప్రధానమైన అంశాలను, రాష్ట్రం గమనించాల్సిన ప్రతిపాదనలు, అలాగే గడచిన ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక ప్రణాళికలను సమీక్షిస్తున్నారు. దీంతోపాటు రాష్ట్ర మంత్రుల జాబితా, పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి, విద్య, ఆరోగ్య, రవాణా, వ్యవసాయం వంటి పలు రంగాలపై దృష్టిపెట్టి చర్చలు జరుపుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ సమావేశంలో బడ్జెట్ 2025-26 రూపకల్పనపై ప్రాధాన్యత ఇచ్చే ప్రతిపాదనలు పరిశీలించనుంది. ముఖ్యంగా, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను పరిగణనలోకి తీసుకొని, ప్రభుత్వం అవసరమైన రుణాల కోసం సూచనలపై చర్చ జరుగుతోంది. ఈ సమావేశం అనంతరం, మంత్రులు తమ శాఖల సమస్యలను ప్రభుత్వానికి సమర్పించడానికి సిద్ధమవుతారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఇక్కడ చర్చించిన ప్రతిపాదనలు, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపుల కోసం మంత్రులు అవసరమైన సూచనలను అందిస్తారు. ఈ సమావేశం రాష్ట్ర ఆర్థిక వ్యూహాన్ని మెరుగుపరచడానికి కీలకమైనదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

# నేడు వసంత పంచమి



బాసర,ఫిబ్రవరి1 మాఘమాసం మొదలైంది. ఈ నెలలోనే చదువుల తల్లి సరస్వతి పుట్టిన రోజు వచ్చింది. అయితే వసంతపంచమి కూడా ఏ తేదీ అన్న మీమాంస ఏర్పడింది. ఈ ఏడాది వసంత పంచమి ఫిబ్రవరి2వ తేది వచ్చింది. ఆ రోజును వసంత పంచమి అంటారు. హిందూ మతానికి చెందిన చదువుకునే పిల్లలు వసంతపంచమి రోజు సరస్వతి దేవిని పూజిస్తారు. కొత్తగా చదువులోకి అడుగుపెట్టేవారికి ఆరోజు అక్షరాభ్యాసం చేయిస్తారు. ఇందుకోసం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాసరలో భారీగా ఏర్పాట్లు చేశారు. ప్రతి సంవత్సరం మాఘ మాసం శుక్లపక్షం 5వ తిథిన వసంత పంచమి జరుపుకుంటాం. క్రోధినామ సంవత్సరంలో వసంత పంచమి ఘనంగా జరుపుకుంటున్నారు. సరస్వతీదేవిని విశేషంగా పూజించి, ప్రత్యేకంగా నైవేద్యాలను సమర్పించి, పిల్లలకు విద్యాబుద్ధులు రావాలని, వారు ఉన్నతంగా ఎదగాలని కోరుకుంటారు.

# దేశాభివృద్ధి ప్రోత్సహించేలా బడ్జెట్

అమరావతి,ఫిబ్రవరి1:కేంద్ర బడ్జెట్ 2025పై కాన్ఫిడిరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ స్పందించింది. బడ్జెట్‌లో చాలా అంశాలు దేశానికి ప్రోత్సాహకంగా ఉందని సీఐఐ చైర్మన్ డీవీ రవీంద్రనాథ్ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ న్యూ ఇన్‌కమ్‌ట్యాక్స్ బిల్లు మిడిల్ క్లాస్‌కు ఉపయోగపడుతుందని.. ఇది పెద్ద విప్లవమే అని చెప్పాలన్నారు. 12 లక్షల వరకూ ఇన్‌కమ్‌ట్యాక్స్ లేకపోవడం చాలా మంచి పరిణామమని చెప్పుకొచ్చారు. టీడీఎస్ సీనియర్ సిటిజన్స్‌కు 2.5 నుంచి 6లక్షలకు పెంచారని డీవీ రవీంద్రనాథ్ తెలిపారు. బడ్జెట్ వ్యవసాయ రంగానికి గొప్ప ఊతం ఇచ్చేలా ఉందని సీఐఐ మాజీ చైర్మన్ లక్ష్మీప్రసాద్ అన్నారు. గ్రామాల్లో మహిళలకు ఉపాది కల్పించేలా బడ్జెట్ ఉందన్నారు. పప్పుధాన్యాలలో ఆత్మనిర్భర్‌గా మారేలా చర్యలు తీసుకున్నారన్నారు. ఆయిల్ సీడ్స్‌ను ప్రోత్సహించేలా చర్యలు ఉన్నాయన్నారు. బిహార్‌లో మఖానా బోర్డు పెట్టాలని నిర్ణయించారని అది మంచి పరిణామమని తెలిపారు. కాటన్ విషయంలో ఇంపోర్టులు తగ్గించి లోకల్‌గా హైఈల్డింగ్ వెరైటీలు తేవాలని మేజర్ ఫండింగ్ చేస్తున్నారన్నారు. చేపలు, రొయ్యల ఎక్సపోర్టుకు ఐదేళ్ల మిషన్ ఇచ్చారని తెలిపారు.

ఈ రంగంలో 60 వేల కోట్ల వరకూ ఎక్స్‌పోర్టు రీచ్ అయ్యే వరకూ ఎంకరేజ్ చేస్తామన్నారని చెప్పారు. కిషాన్ క్రెడిట్ కార్డులకు 3 లక్షల నుంచి 5 లక్షలు వరకూ పెంచారన్నారు. యూరియా దిగుమతిని తగ్గించి ఇక్కడే ఉత్పత్తి చేయాలని నిర్ణయం తీసుకోవడం శుభపరిణామమన్నారు. 10 లక్షల వెరైటీలతో జీన్ బ్యాంకు ఏర్పాటుకు తీసుకున్న నిర్ణయం చాలా మంచిదన్నారు. ఇది బయోటెక్నాలజీకి సంభందించి మంచి నిర్ణయమని లక్ష్మీ ప్రసాద్ వెల్లడించారు. ఎంఎస్ఎంఈ లో రెండు అంశాలను ప్రధానంగా కవర్ చేశారని మాజీ సీఐఐ చైర్మన్ డి.రామకృష్ణ అన్నారు. స్టార్టప్‌కు క్రెడిట్ గ్యారెంటీ స్కీం, లోన్స్ విషయంలో సానుకూలంగా ఉన్నారన్నారు.

ఫుట్ వేర్, టాయిస్, ఫుడ్ వంటివి అభివృద్ధికి స్కిల్ యూనివర్సిటీలు అంతర్జాతీయ స్థాయిలో తెస్తామనడం మంచిదే అని చెప్పారు. ఏఐని అగ్రికల్చర్, హెల్త్‌లలో ఎలా అప్లై చేయాలని అనే ప్లాన్ ఉన్నట్టు చెప్పారన్నారు. అయితే ఈ సారి బడ్జెట్ మొత్తంగా కాస్త డిసప్పాయింట్‌మెంట్ ఉందన్నారు. 40 శాతం యువతకు ఉద్యోగాలు లేవని..

వారికి స్కిల్ పెంచి మెయిన్ స్ట్రీంలోకి తేవాలి అనేది ముఖ్యమన్నారు. ఎయిర్ పోర్టులు పెంచడంతో పాటు ఇతర ఇన్‌ఫ్రాస్ట్రచ్చర్ పైనా మాట్లాడడం మంచిదే అని రామకృష్ణ పేర్కొన్నారు.




## నిర్మలా సీతారామన్‌కు జ్యోతిష్యశాస్త్రంపై నమ్మకం ఉందనుకుంటా..

### మాజీ మంత్రి చిదంబరం సెటైర్లు..!



వచ్చే ఆర్థిక సంవత్సరా (2025-26)నికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌పై కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి, కాంగ్రెస్ పార్టీ నేత పీ చిదంబరం సంచలన వ్యాఖ్యలు చేశారు. నిర్మలా సీతారామన్‌కు జ్యోతిష్య శాస్త్రం మీద నమ్మకం ఉన్నట్లు కనిపిస్తుందని మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. '2025-26లో పెట్టుబడి వ్యయం రూ.1,02,661 కోట్లు పెంచారు. కానీ, 2024-25లోనూ ఇదే జరిగింది. లక్ష్యాన్ని చేరుకోవడంలో ప్రభుత్వ సామర్థ్యంపైనే నాకు డౌట్' అని వ్యాఖ్యానించారు.బడ్జెట్ అంచనాల్లో ద్రవ్యలోటు 4.9శాతానికి తగ్గించాలని ప్రతిపాదిస్తే సవరించిన అంచనాల్లో 4.8 శాతానికి మాత్రమే తగ్గిందని, ఇందులో చెప్పుకోదగిన పురోగతేమీ లేదని చిదంబరం పేర్కొన్నారు. ఇది భారత ఆర్థిక వ్యవస్థకు భారీ మూల్యాన్ని మిగులుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. వివిధ పథకాలకు నిధుల కేటాయింపులు తగ్గాయని గుర్తు చేసిన చిదంబరం.. ఆయా పథకాల అమలు విషయమై కేంద్రానికి ఉన్న సామర్థ్యం ఏమిటో తెలుస్తోందన్నారు. ఇక ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీల సంక్షేమానికి నిధులు నిర్దాక్షిణ్యంగా తగ్గించేశారని ఆరోపించారు.

## కొత్త ఐటీ విధానంలో కనీస పన్ను మినహాయింపు పరిమితి ఎంతో తెలుసా..!




కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వచ్చే ఆర్థిక సంవత్సర (2025-26) బడ్జెట్‌ను శనివారం పార్లమెంట్‌కు సమర్పించారు. బడ్జెట్‌లో కీలకమైన ఆదాయం పన్ను శ్లాబ్‌ల విషయమై మధ్య తరగతి వర్గానికి కాస్త రిలీఫ్ కల్పించారు. రూ.4 లక్షల వరకూ ఆదాయం పన్ను ప్రాథమిక మినహాయింపు కల్పిం చారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో నూతన ఆదాయం పన్ను విధానం కింద రూ.3 లక్షల వరకూ కనీస పన్ను మినహాయింపు కల్పించారు నిర్మలా సీతారామన్.2023-24లో నూతన ఆదాయం పన్ను విధానం ద్వారా కనీస పన్ను మినహాయింపు రూ.2.5లక్షలకే పరిమితం చేశారు. కానీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో దాన్ని రూ.3 లక్షలకు పెంచారు నిర్మలా సీతారామన్. వివిధ పన్ను పొదుపు పథకాలతో కలిసి ఉన్న పాత ఆదాయం పన్ను విధానంలో చివరిగా 2014 లో రూ.2 లక్షల నుంచి రూ.2.5 లక్షలకు మాత్రమే కనీస పన్ను మినహాయింపు పరిమితి పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకున్నది.కనీస పన్ను మినహాయింపు పరిమితికి మించి ఆదాయం పెరిగితే సదరు పన్ను చెల్లింపుదారులు కనీస శ్లాబ్ ఆదాయం పన్ను చెల్లించాల్సిందే. కొన్ని ప్రత్యేకమైన కేసుల్లో తప్ప.. స్థూల పన్ను ఆధారిత ఆదాయం కొత్తగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించిన కనీస పరిమితిని దాటినా ఐటీఆర్ ఫైల్ చేయాల్సి ఉంటుంది.

## ఒడిదొడుకుల మధ్య ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు..!




కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన 2025-26 కేంద్ర బడ్జెట్ నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్‌లో ఫ్లాట్‌గా ముగిశాయి. శనివారం ఉదయం లాభాలతో ప్రారంభమైనా.. తిరిగి నష్టాల్లోకి పడిపోయాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్ స్వల్పంగా 5.39 పాయింట్లు లాభంతో 77,505.96 పాయింట్ల వద్ద ముగిసింది. అంతర్గత ట్రేడింగ్‌లో 77,899.05 పాయింట్ల గరిష్టానికి చేరుకుని.. తిరిగి 77,006.47 పాయింట్ల కనిష్ట స్థాయికి పతనమైంది. ఎన్ఎస్ఈ-50 సూచీ నిఫ్టీ 26.25 పాయింట్ల లబ్ధితో 23,482.15 పాయింట్ల వద్ద స్థిర పడింది. ఇంట్రా డే ట్రేడింగ్‌లో 23,632.45 పాయింట్ల గరిష్టానికి దూసుకెళ్లి.. తిరిగి 23,318.30 పాయింట్ల కనిష్ట స్థాయికి పతనమైంది.బీఎస్ఈ-30లో జొమాటో ఏడు శాతానికి పైగా లబ్ధి పొందగా, ఐటీసీ హొటల్స్, ఐటీసీ, మహీంద్రా అండ్ మహీంద్రా, ఏషియన్ పెయింట్స్, టైటాన్, ఇండస్ఇండ్ బ్యాంక్ తదితర స్టాక్స్ లాభ పడ్డాయి. మరోవైపు పవర్ గ్రిడ్, ఎల్ అండ్ టీ, ఎన్టీపీసీ, అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌సీఎల్ టెక్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, అదానీ పోర్ట్స్‌నష్టాలతో ముగిశాయి.

# సబ్‌స్టిట్యూషన్‌పై చెలరేగుతున్న దుమారం

### తప్పుబడుతున్న బట్లర్, మాజీ క్రికెటర్లు

టీమిండియా యువ పేసర్ హర్షిత్ రాణా కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా అంతర్జాతీయ టీ20ల్లోకి అరంగేట్రం చేయడం తీవ్ర వివాదాస్పదమైంది. అతను బరిలోకి దిగడాన్ని ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్‌తో సహా మాజీ క్రికెటర్లు తప్పుబడుతున్నారు. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా పుణె వేదికగా శుక్రవారం జరిగిన నాలుగో టీ20లో సమష్టిగా రాణించిన టీమిండియా 15 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌ను ఓడించిన విషయం తెలిసిందే. ఈ గెలుపుతో 3-1తో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కైవసం చేసుకుంది. అయితే ఈ మ్యాచ్‌లో హర్షిత్ రాణా కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా టీ20ల్లోకి అరంగేట్రం చేసి మ్యాచ్ విన్నింగ్ పెర్ఫామెన్స్ కనబర్చాడు. మూడు కీలక వికెట్లు తీసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. శివమ్ దూబే కంకషన్ గాయానికి గురవ్వడంతో అతని స్థానంలో బరిలోకి దిగాడు. భారత బ్యాటింగ్ సందర్భంగా ఆఖరి ఓవర్‌లో జేమీ ఓవర్టన్ వేసిన బౌన్సర్ శివమ్ దూబే హెల్మెట్‌కు బలంగా తాకింది. రూల్స్ ప్రకారం ఫిజియోలు వచ్చి అతన్ని పరీక్షించారు. బాగానే ఉందని చెప్పిన శివమ్ దూబే బ్యాటింగ్ కూడా కొనసాగించాడు. కానీ ఏమైందో ఏమో తెలియదు కానీ అతను ఫీల్డింగ్ చేయలేదు. రెండు ఓవర్ల తర్వాత అతని స్థానంలో హర్షిత్ రాణా కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా బరిలోకి దిగాడు. 3 వికెట్లు తీయడంతో పాటు జోస్ బట్లర్ క్యాచ్ అందుకున్నాడు. అయితే ఇది రూల్స్‌కు విరుద్ధమని, అన్యాయమని జోస్ బట్లర్ అసహనం వ్యక్తం చేశాడు. హర్షిత్ రాణా శివమ్ దూబేకు సరిపోలే ఆటగాడు ఏ మాత్రం కాదని మండిపడ్డాడు. ఈ నిర్ణయం తమ విజయాన్ని ప్రభావితం చేసిందన్నాడు. ఈ క్రమంలోనే కంకషన్ సబ్‌స్టిట్యూషన్ రూల్ తీవ్ర చర్చనీయాంశమైంది. అసలు ఈ రూల్ ఏంటో తెలుసుకుందాం. క్రికెట్‌లో ప్రమాదాలు తగ్గించడానికి, ఆస్ట్రేలియా క్రికెటర్ ఫిలిప్ హ్యూస్ మరణం వంటి ఉదంతాలు పునరావృతం కావద్దనే ఉద్దేశంతో ఐసీసీ ఈ కంకషన్ రూల్ తీసుకొచ్చింది. బ్యాటర్ హెల్మెట్, తల, మెడ భాగంలో బంతి తాకినప్పుడు తప్పనిసరిగా ఫిజియోలు వచ్చి పరిశీలించాలనే నియమం పెట్టింది. అంతేకాకుండా కంకషన్ గాయానికి గురైన ప్లేయర్ ఆడలేని పరిస్థితి ఉంటే సబ్‌స్టిట్యూట్‌గా మరొకరిని తుది జట్టులోకి తీసుకునే వెసులుబాటు కల్పించింది. ఐసీసీ నియమం 1.2.7.3 ప్రకారం కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా సరిపోలే ఆటగాడిని బరిలోకి దించవచ్చు. అయితే ఈ అభ్యర్థనను మ్యాచ్ రిఫరీ ఆమోదించాలి. ఈ నిర్ణయం కారణంగా కంకషన్ రిప్లేస్‌మెంట్ చేసే జట్టుకు ఎక్కువ ప్రయోజనం చేకూరకూడదు. అంటే బ్యాటర్ స్థానంలో బ్యాటర్, బౌలర్ స్థానంలో బౌలరే, ఆల్‌రౌండర్ స్థానంలో ఆల్‌రౌండనే ఆడించాలి. అయితే ఐసీసీ రూల్ 1.2.7.7 ప్రకారం కంకషన్ సబ్‌స్టిట్యూషన్‌పై మ్యాచ్ రిఫరీదే తుది నిర్ణయం. ఈ నిర్ణయాన్ని అప్పీల్ చేసే అవకాశం ప్రత్యర్థి జట్టుకు ఉండదు.



ఈ క్రమంలోనే మ్యాచ్ రిఫరీ జవగళ్ శ్రీనాథ్.. శివమ్ దూబే స్థానంలో హర్షిత్ రాణా ఆల్‌రౌండర్‌గా పరిగణించి కంకషన్ సబ్‌స్టిట్యూషన్‌కు అనుమతించాడు. అయితే ఈ ఇద్దరూ సరిపోలే ఆటగాళ్లు కాదని ఈ ప్రపంచానికి మొత్తం తెలుసని, ఇది అన్యాయమని మాజీ క్రికెటర్లు తప్పుబడుతున్నారు.

టీమిండియా కంకషన్ సబ్‌స్టిట్యూట్‌ను వాడుకోవడం ఇదే తొలిసారి కాదు. 2020లో ఆస్ట్రేలియాతో జరిగిన టీ20లో జడేజా స్థానంలో చాహల్‌ను కంకషన్ సబ్‌స్టిట్యూషన్‌గా బరిలోకి దించింది. ఆ మ్యాచ్‌లో చాహల్ 3 వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

# తొలి మ్యాచ్‌లోనే 5 వికెట్లు, హ్యాట్రిక్

### అండర్-19 టీ20 ప్రపంచకప్‌లో చరిత్ర సృష్టించిన వైష్ణవి శర్మ




025 మహిళల అండర్-19 టీ20 ప్రపంచకప్‌లో భారత జట్టు ఫైనల్‌కు చేరినప్పటి నుండి, లెఫ్ట్-ఆర్మ్ స్పిన్నర్ వైష్ణవి శర్మ అసాధారణ ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించింది. తన స్పిన్ మాయాజాలంతో ప్రత్యర్థి జట్లను కుదిపేసిన ఆమె, భవిష్యత్తులో భారత మహిళా క్రికెట్‌కు కీలక ఆటగాళ్లలో ఒకరిగా నిలిచే అవకాశముంది. వైష్ణవి శర్మ తన అండర్-19 టీ20 ప్రపంచకప్‌లో అరంగేట్రం చేసిన రోజే చరిత్ర సృష్టించింది. మలేషియాపై తన తొలి మ్యాచ్‌లోనే 5 వికెట్లు తీసి, హ్యాట్రిక్ సాధించిన తొలి భారతీయ స్పిన్నర్‌గా నిలిచింది. ఆమె బౌలింగ్‌కు ప్రత్యర్థి జట్టు నిలవలేకపోయింది. భారత కెప్టెన్ నికి ప్రసాద్ తన ఆటను ప్రశంసిస్తూ, "ఆమె దేశం కోసం తొలి మ్యాచ్‌లోనే అద్భుతంగా రాణించింది," అని తెలిపారు. వైష్ణవి ప్రతిభ కొత్తేమీ కాదు. 2022లో జరిగిన మహిళల అండర్-19 టీ20 ట్రోఫీ ఫైనల్‌లో ఆమె తన బౌలింగ్‌తో ప్రత్యర్థి జట్టు కర్ణాటకను ఓడించేందుకు కీలక పాత్ర పోషించింది. నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన ఆ మ్యాచ్‌లో ఆమె 2 వికెట్లు తీసి, 50% డాట్ బాల్స్ వేయడం ద్వారా తన నైపుణ్యాన్ని ప్రదర్శించింది. 2022 అండర్-19 టోర్నమెంట్‌లో ఆమె 23 వికెట్లు తీసి అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచింది. తన అద్భుత ప్రదర్శనకు గాను, %దీజజ×% ఆమెను 'జగ్మోహన్ దాల్మియా ట్రోఫీ %-% ఉత్తమ మహిళా క్రికెటర్ (జూనియర్ డొమెస్టిక్)' అవార్డుతో సత్కరించింది. 2023లో, అండర్-19 టీ20 ట్రోఫీలో కర్ణాటకతో జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో వైష్ణవి తన బౌలింగ్ నైపుణ్యాన్ని మరోసారి నిరూపించుకుంది. ఆమె 4 ఓవర్లలో మెయిడిన్ బౌలింగ్ చేస్తూ కర్ణాటక కెప్టెన్ నికి ప్రసాద్ వికెట్‌ను కూల్చింది. మిజోరామ్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ, 22 డాట్ బాల్స్ వేయడంతో పాటు, కేవలం 2 పరుగులకే 2 వికెట్లు తీసింది. 2025 అండర్-19 టీ20 ప్రపంచకప్‌లోనూ వైష్ణవి అదే విధంగా కొనసాగింది. ఇప్పటివరకు ఆడిన 5 మ్యాచ్‌ల్లో ఆమె 15 వికెట్లు తీసి, అత్యధిక వికెట్లు సాధించిన బౌలర్‌గా నిలిచింది. మలేషియాపై 5 వికెట్లు తీసిన తర్వాత, సూపర్ సిక్స్‌ల్లో బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లో 3-15తో రాణించింది, ఇంగ్లండ్‌తో సెమీ ఫైనల్‌లో తన అద్భుత బౌలింగ్‌తో 3 వికెట్లు తీయడంతో, భారత్ తేలికగా విజయం సాధించింది. సెమీఫైనల్‌లో ఆమె షార్లెట్ స్టబ్స్, ప్రిషా థానవాలా, షార్లెట్ లాంబెర్ట్‌లను వరుసగా ఔట్ చేస్తూ ఇంగ్లండ్‌ను కష్టాల్లో పడేసింది. ఒక్క ఆరు బంతుల వ్యవధిలోనే ఇంగ్లండ్ జట్టు 89/5 నుంచి 92/8కి పడిపోయింది. గ్వాలియర్‌కు చెందిన వైష్ణవి చిన్నతనం నుండి క్రికెట్‌పై ఆసక్తి చూపించింది. ఐదు సంవత్సరాల వయసులోనే తాన్సెన్ క్రికెట్ అకాడమీలో శిక్షణ ప్రారంభించింది. తన స్పిన్ బౌలింగ్‌లో వేగాన్ని, నియంత్రణను రవీంద్ర జడేజాను ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి చేసుకుంది. ఇప్పుడు, భారత జట్టు 2025 అండర్-19 టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో దక్షిణాఫ్రికాతో తలపడనుంది.

# అరుణ్ జైట్లీ స్టేడియంలో బయటపడ్డ భద్రతా వైఫల్యం



### కోహ్లీ కోసం మైదానంలోకి దూసుకొచ్చిన ఫ్యాన్స్? నిర్లక్ష్యం ప్రదర్శించడంపై విమర్శలు

టీమ్ఇండియా రన్ మెషీన్ విరాట్ కోహ్లీ రంజీ మ్యాచ్ ఆడటం వల్ల దిల్లీలోని అరుణ్ జైట్లీ మైదానానికి అభిమానులు పోటెత్తారు. బ్యాటింగ్‌లో విరాట్ తడబాటుకు గురైనప్పటికీ, అతడిని చూసేందుకూ ఫ్యాన్స్ మైదానానికి భారీగా తరలివచ్చారు. ఈ క్రమంలో దిల్లీ క్రికెట్ సంఘం భారీగా భద్రత చర్యలు చేపట్టినట్లు వార్తలు వచ్చాయి. వాస్తవ పరిస్థితిలోకి వచ్చేసరికి మాత్రం భద్రతా వైఫల్యం స్పష్టంగా కనిపించింది. సెక్యూరిటీని దాటుకొని మ్యాచ్? మధ్యలో ముగ్గురు అభిమానులు విరాట్?వైపు మైదానంలోకి దూసుకొచ్చారు. శనివారం విరాట్ కోహ్లీ ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో ముగ్గురు అభిమానులు మైదానంలోకి దూసుకొచ్చారు. కోహ్లీ పాదాలను తాకేందుకు యత్నించారు. తొలి రోజు ఆటలోనూ ఓ అభిమాని ఇలానే చేశాడు. దీంతో సోషల్ మీడియాలో ఆ వీడియోలు వైరల్ అయ్యాయి. వెంటనే గ్రౌండ్ సిబ్బంది, పోలీసులు వచ్చి పరిస్థితిని చక్కదిద్దారు. అయితే, స్టార్ ప్లేయర్ భద్రత విషయంలో ఇలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. రెండు సార్లు స్టార్ ప్లేయర్ విషయంలో భద్రతా వైఫల్యం ఏంటని ప్రశ్నిస్తున్నారు? రైల్వేస్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో దిల్లీ తరఫున బరిలోకి దిగిన విరాట్ తొలి ఇన్నింగ్స్?లో (6) సింగిల్ డిజిట్‌కే ఔటయ్యాడు. సంగ్వాన్ బౌలింగ్‌లో లైన్ అండ్ లెంగ్త్ బంతిని ఆడటంలో విఫలమైన కోహ్లీ వికెట్ సమర్పించుకున్నాడు. దీంతో దేశవాళీ క్రికెట్ బరిలోకి దిగి విఫలమైన స్టార్ బ్యాటర్ల తాజా జాబితాలో కోహ్లీ కూడా చేరిపోయాడు. ఇంతకుముందు రౌండ్ మ్యాచ్?లో రిషభ్ పంత్, రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్ కూడా రాణించలేకపోయారు.


సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
ఆదివారం 02 ఫిబ్రవరి 2025

# సైఫ్ అలీఖాన్ కొడుకు సినిమా ఫస్ట్‌లుక్ రిలీజ్

బాలీవుడ్ అగ్ర నటుడు సైఫ్ అలీఖాన్ కొడుకు ఇబ్రహీం అలీఖాన్ బాలీవుడ్ ఎంట్రీకి రంగం సిద్ధం అయ్యింది. ఇప్పటికే ఇబ్రహీం ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు అగ్ర దర్శకుడు, నిర్మాత కరణ్ జోహార్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు. అయితే ఇబ్రహీం అలీఖాన్ ఓటీటీ డెబ్యూ ఇవ్వనున్నట్లు తెలుస్తుంది. తాజాగా ఈ మూవీ ఫస్ట్ లుక్‌తో పాటు టైటిల్, ఓటీటీ స్ట్రీమింగ్ వేదికను రివీల్ చేశారు మేకర్స్. ఇబ్రహీం అలీఖాన్ కథానాయకుడిగా ఎంట్రీ ఇవ్వబోతున్న చిత్రం నదానియన్. ఈ సినిమాలో శ్రీదేవి చిన్నకూతురు ఖుషి కపూర్ కథానాయికగా నటిస్తుంది. షౌన గౌతమ్ దర్శకత్వం వహిస్తుండగా.. ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కరణ్ జోహార్, అపూర్వ మెహతా, సోనేం మిశ్రా కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ వేదికగా త్వరలోనే ప్రీమియర్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. ఈ ఫస్ట్ లుక్ గమనిస్తే.. ఈ చిత్రం యూత్‌ఫుల్ కథతో రాబోతున్నట్లు తెలుస్తుంది.




# రష్మిక డెడీకేషన్‌కు హాట్సాప్ : విక్కీకౌశల్



మరాఠీ యోధుడు ఛత్రపతి శివాజీ తనయుడు శంభాజీ మహారాజ్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ప్రాజెక్ట్ ఛావా. బాలీవుడ్ స్టార్ యాక్టర్ విక్కీకౌశల్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న ఈ చిత్రానికి లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించింది. రష్మిక ఇందులో మహారాణి యేసుబాయి పాత్రలో నటిస్తోంది. ఈ మూవీ ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా విక్కీకౌశల్ అండ్ రష్మిక టీం రీసెంట్‌గా హైదరాబాద్‌కు వచ్చేసిందని తెలిసిందే. అయితే కాలుకి గాయంతో కొన్ని రోజులుగా బెడ్ రెస్ట్‌లో ఉందని తెలిసిందే. నడవలేని స్థితిలో విశ్రాంతి తీసుకోవాల్సిన రష్మిక మందన్నా.. అదేమీ పట్టించుకోకుండా ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది.

# మూడో పెళ్లికి అమీర్‌ఖాన్ సిద్ధం



బాలీవుడ్ స్టార్ నటుడు ఆమీర్ ఖాన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న లీడింగ్ యాక్టర్లలో టాప్‌లో ఉంటారు. ఆయన్ని ముద్దుగా మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ అని కూడా పిలుస్తుంటారు. లగాన్, గజినీ, పీకే, దంగల్‌తోపాటు ఎన్నో బ్లాక్‌బస్టర్ హిట్స్ అందించి సక్సెస్ రేంజ్‌లో ఉన్న ఈ స్టార్ పర్సనల్ లైఫ్‌లో మాత్రం అంత హ్యాపీగా లేడనే చెప్పాలి. ఇప్పటికే ఇద్దరు భార్యలకు విడాకులు ఇచ్చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆమీర్ వయసు 59 ఏళ్లు. ఈ క్రమంలోనే ఆమీర్ ముచ్చటగా మూడో పెళ్లిక సిద్ధమైనట్లు తెలిసింది. బెంగళూరుకు చెందిన ఓ మహిళతో ఆమీర్ ఖాన్ గత కొంతకాలంగా డేటింగ్‌లో ఉన్నట్లు సోషల్ మీడియాలో తెగ ప్రచారం జరుగుతోంది. ఆమెను ఇటీవలే తన కుటుంబ సభ్యులకు కూడా పరిచయం చేసినట్లు టాక్. వీరి పెళ్లికి కుటుంబ సభ్యులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. అన్నీ కుదిరితే అతి త్వరలోనే ఆమీర్ మూడోసారి పెళ్లి పీటలు ఎక్కనున్నట్లు నటుడి దగ్గరి వ్యక్తి ఒకరు చెప్పినట్లు జాతీయ మీడియాలో కూడా వరుస కథనాలు వస్తున్నాయి. 'ఆమీర్ బెంగళూరుకు చెందిన ఓ మహిళతో డేటింగ్‌లో ఉన్నారు. వారి గోప్యతను గౌరవించి వ్యక్తిగత వివరాలు వెల్లడించలేను. ఆమెను ఆమీర్ తన కుటుంబ సభ్యులందరికీ పరిచయం చేశాడు. ఆ మీటింగ్ చాలా బాగా జరిగింది' అంటూ సరదు వ్యక్తి చెప్పినట్లు మీడియా పేర్కొంది.



# సాయిపల్లవికి విశ్రాంతి అవసరం

సాయిపల్లవికి విశ్రాంతి కావాలని వైద్యులు సూచించారు. ఆమె అనారోగ్యానికి గురయ్యారని దర్శకుడు చందు మొండేటి ముంబయిలో జరిగిన 'తండేల్' ట్రైలర్ విడుదల కార్యక్రమంలో చెప్పారు. అందుకే ఆమె ఈవెంట్‌కి హాజరు కాలేకపోయారని తెలిపారు. ఆయన మాట్లాడుతూ "సాయిపల్లవి కొన్ని రోజుల నుంచి జ్వరం, జలుబు తో బాధ పడుతున్నారు. అయినా సినిమాకు సంబంధించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దీంతో ఆమె మరింత నీరసించారు. వైద్యులు ఆమెకు కనీసం రెండు రోజులు బెడ్ రెస్ట్ లి అవసరమని సూచించారు. అందుకే ఆమె ముంబయి వేదికగా జరిగిన ట్రైలర్ విడుదల కార్యక్రమంలో పాల్గొనలేకపోయారు" అని అన్నారు. నాగచైతన్య, సాయిపల్లవి జంటగా చందు మొండేటి దర్శకత్వం వహించిన చిత్రం 'తండేల్'. వాస్తవ సంఘటనల ఆధారంగా అల్లుకున్న ఈ ప్రేమకథలో రాజుగా నాగచైతన్య, బుజ్జిగా సాయిపల్లవి కనిపించనున్నారు. అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు రానుందీ సినిమా.

# మనం చేసే ర్యాగింగ్ ఇతరుల ప్రాణాలు హరిస్తుంది : సమంత

సమంత ఏమన్నారంటే "రోజులు మారాయి.. అన్నీ అప్‌డేట్ అవుతున్నాయి. మనం 2025లో ఉన్నాం. అయినా మనుషుల్లో మార్పు కనిపించడం లేదు. ద్వేషం, విషంతో నిండిన కొంతమంది వ్యక్తుల కారణంగా ఓ బాలుడు తన జీవితాన్ని కోల్పోయాడు. హేళనగా చూడటం, ర్యాగింగ్ వంటివి ఎంతటి ప్రమాదకరమో ఈ ఘటన తెలియజేస్తోంది. మన దగ్గర కఠినమైన ర్యాగింగ్ చట్టాలు ఉన్నాయి. తాము ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి చెబితే ఎలాంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తోందోనని చాలామంది విద్యార్థులు సైలెంట్‌గా ఉంటున్నారు. ఇబ్బందుల్ని బయటకు చెప్పడం లేదు. తమలో తామే బాధ పడుతున్నారు. మనం ఎక్కడ విఫలం అవుతున్నాం. ఈ ఘటనపై సంతాపం తెలియజేయడమే కాదు.. కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయాలి. అధికారులు ఈ ఘటన గురించి క్షుణ్ణంగా పరిశీలించాలని కోరుకుంటున్నా. నిజానిజాలు బయటకు వస్తాయని ఆశిస్తున్నాను. ఆ విద్యార్థికి న్యాయం జరగాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. అలాగే, ఎదుటి వారి నుంచి బెదిరింపులు, వేధింపులు, అవమానకర చర్యలు ఎదురైతే వాటి గురించి బయటకు మాట్లాడాలి. అలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు సపోర్ట్‌గా నిలవండి" అని సమంత తన పోస్ట్‌లో పేర్కొన్నారు.



# తండేల్ ప్రీ రిలీజ్ వేడుక వాయిదా




నటుడు అక్కినేని నాగ చైతన్య ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం తండేల్. మలయాళీ బ్యూటీ సాయి పల్లవి కథనాయికగా నటిస్తుండగా.. చందు మొండేటి దర్శకత్వం వహిస్తున్నాడు. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఫిబ్రవరి 07న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదల తేదీ దగ్గర పడుతున్న సందర్భంగా శనివారం ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ వేడుక రేపటికి వాయిదా వేస్తున్నట్లు చిత్రయూనిట్ ఎక్స్ వేదికగా ప్రకటించింది. "ది ఐకానిక్ తండేల్ జాతరను రేపటికి వాయిదా వేస్తున్నాం. ఈవెంట్ భారీ స్థాయిలో ఉంటుంది. ఈ పాలి యాట గురితప్పేదే లేదేస్" అంటూ పోస్ట్ పెట్టింది. ఇక ఈ వేడుకకు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ముఖ్య అతిథిగా రాబోతున్న విషయం తెలిసిందే.

Printed Published and owned by Polagoni Rajesh Printed at PMRPublications, Ranga Reddy (Dist), Telangana 50150. at H.No 4-136/12,Journalist colony, Turkayamjal,Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh. www.sai suryaadaily.com